www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
14.09.2024
సంపుటి:2 సంచిక:321

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

## పోర్ట్ బ్లెయిర్ పేరు.. ఇక నుంచి శ్రీ విజయ పురం

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా నామకరణం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

అండమాన్, నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును కేంద్ర ప్రభుత్వం మార్పు చేసింది. శ్రీ విజయ పురం అని నామకరణం చేసినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం తెలిపారు. వలసవాద ముద్రల నుంచి దేశాన్ని విముక్తి చేయాలన్న ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తి, దార్శనికతలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మన చరిత్ర, స్వాతంత్ర్య పోరాటంలో శ్రీ విజయ పురానికి ఎనలేని స్థానం



ఉందని అమిత్ షా ట్వీట్ చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో సాధించిన

..మిగతా 2 లో



# వరద నష్టం రూ.10,032 కోట్లు

## ఎలాంటి రూల్స్ పెట్టకుండా తక్షణం సాయం చేయండి

- మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మించాలి
- కేంద్రబృందంతో ముఖ్యమంత్రి భేటీ
- ఇప్పటికే ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేంద్ర బృందం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఖమ్మంలో కేంద్ర బృందం పర్యటనరాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు.. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ లహాదారు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఖమ్మం నగరంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు బృందాలుగా వీడి సభ్యులు పర్యటించి నష్టం అంచనా వేశారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, కాల్వొడ్డు, బొక్కలగడ్డ, ప్రకాష్‌నగర్, మోతీ నగర్‌లోని రాజీవ్ గృహకల్పలో ఓ బృందం పర్యటించింది. అటు, రెండో బృందం నగరంలోని దానవాయిగూడెం, తల్లంపాడు తెల్దారుపల్లి, ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, ప్రకాష్ నగర్‌లో పర్యటించి వరద నష్టాన్ని అంచనా వేసింది. వరద కారణంగా కోతకు గురైన పొలాలు, ఇసుక మేటలు వేసిన పొలాలను కేంద్ర బృందం పరిశీలించింది. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

**వరద నష్టం ఎంతంటే.?**

ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ.10,032 కోట్ల నష్టం వాటిల్లిందని రేవంత్ రెడ్డి అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతినగా.. దాదాపు దీని నష్టం రూ.2 వేల కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. వంతెనల ధ్వంసంతో మరో రూ.700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు రూ.200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. అటు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్ల రిపేర్ల కోసం దాదాపు రూ.150 కోట్లకు పైగానే నిధులు అవసరం అవుతాయన్నారు.

అటు, ఏపీ సీఎం చంద్రబాబుతోనూ కేంద్ర బృంద సభ్యులు గురువారం భేటీ అయ్యారు. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించిన బృంద సభ్యులు

..మిగతా 3 లో

**తెలంగాణలో వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించిన దృష్ట్యా ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బృందాన్ని కోరారు. రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలని.. వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ భేటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.**

## ఇప్పటికీ బీఆర్ఎస్‌లో ఉన్నా

- కేసీఆర్ అంటే గౌరవం ఆదరించి ఆశీర్వదించారు
- కౌశిక్‌రెడ్డి వంటి చీడపురుగులు ఉంటే బీఆర్ఎస్‌కు మచ్చ.
- ఆయనవి రెచ్చగొట్టే వ్యాఖ్యలు
- ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే దుర్బుద్ధి
- మహిళా గవర్నర్‌ను అవమానించిన చరిత్ర కౌశిక్ ది.
- శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నేను ఇప్పటికీ బీఆర్ఎస్‌లో ఉన్నా.. కేసీఆర్‌ను కలిసేది నా వ్యక్తిగత విషయం. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు'' అంటూ శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూన... జూనియర్ ఎమ్మెల్యే.. సీనియర్ సభ్యుడిని దుర్భాషలాడారన్నారు. తన మాట్లాడటానికి బీఆర్ఎస్‌లో ఎవరూ లేరా అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏమైనా పదవి ఇచ్చిందా? అని ప్రశ్నించారు.

కౌశిక్‌రెడ్డి రౌడీయిజం చేయడం దేనికి అని నిలదీశారు. కౌశిక్‌రెడ్డి గతంలోనూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. మహిళలను అవమానించేలా కౌశిక్‌రెడ్డి మాట్లాడారన్నారు. మహిళలను అవమానించేలా చీర, గాజులు గురించి కౌశిక్ మాట్లాడారని తెలిపారు. కౌశిక్‌రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చారని.. తీరు మార్చుకోవాలి అని హితవుపలికారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కౌశిక్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శలించారు. రెచ్చగొట్టినందునే తాను మాట్లాడాల్సి వచ్చిందన్నారు. ''కేసీఆర్ అంటే నాకు గౌరవమే. కేసీఆర్ మమ్మల్ని ఆదరించి.. ఆశీర్వదించారు. కౌశిక్‌రెడ్డి వంటి చీడపురుగులు ఉంటే బీఆర్ఎస్‌కు మచ్చ. కౌశిక్‌రెడ్డి తీరుతో కేసీఆర్ గతంలో చేసిన సేవలకు చెడ్డపేరు. నోరు అదుపులో లేని మనిషిని ఊరు మీదకు వదిలేశారు'' అంటూ



వ్యాఖ్యలు చేశారు. కౌశిక్ రెడ్డి భాషను కేసీఆర్, హరీష్ సమర్థిస్తే తాను సమర్థిస్తానని తెలిపారు. తాను నోరు జారింది కూడా వాస్తవమే అని ఎమ్మెల్యే అంగీకరించారు. అక్రమ సంపాదనపై కౌశిక్ చేసిన ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ విసిరారు. కౌశిక్ వలన బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు మచ్చ వస్తోందని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి లాంటి వారి వలనే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందన్నారు. సమాజంలో సగ

..మిగతా 2 లో



## లిక్కర్ స్కామ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్ కు బిగ్ రిలీఫ్

- సీబీఐ కేసులో బెయిల్
- ఆరు నెలల తర్వాత తిహార్ జైలు నుంచి విడుదల
- కేసుపై బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దన్న కోర్టు
- సుదీర్ఘంగా జైల్లో ఉంచడం కరెక్ట్ కాదు
- ఈడీ కేసులో బెయిల్ వస్తే సీబీఐ అరెస్ట్ చేయడం ఏమిటి?

3 లో

## రేవంత్ విసిరే రాళ్లు.. బీఆర్ఎస్ కు పునాధి రాళ్లు

- ఎన్ని రాళ్లు విసురుతావో విసురు
- పోరాటాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తేం కాదు
- ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కోర్టులో చుక్కెదురు
- దాని దృష్టి మళ్లించేందుకే రేవంత్ డ్రామాలు
- మాజీ మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఎన్ని రాళ్లు విసురుతావో విసురు.. ఆ రాళ్లే మళ్లీ మా ప్రభుత్వం రావడానికి పునాది రాళ్లుగా మారుతాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాళ్ల దాడులకు భయపడుతారు అనుకుంటున్నావేమో.. పోరాటాలు తమకు కొత్తేం కాదు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కోకాపేట్‌లోని తన



నివాసంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి నగ్నంగా బయటపడ్డారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు

..మిగతా 2 లో

## గాంధీ దమ్ముంటే రాజీనామా చెయ్..

- అరేకపూడికి కౌశిక్ సవాల్

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

రాజకీయ కుట్రతోనే రేవంత్ సర్కార్ ప్రాంతీయ బేధాలకు తెరలేపుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆక్షేపించారు. ఆంధ్రా సెటిలర్లు అంటే తనకు గౌరవం ఉందని తెలిపారు. ప్రభుత్వ చర్యలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుందని, రాష్ట్ర రాజధాని అభివృద్ధి కాకుండా సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారని ధ్వజమెత్తారు.కేసీఆర్ పదేళ్ల కాలంలో ఒక్కఆంధ్రా వారికైనా ఏమైనా ఇబ్బంది జరిగిందా అని ప్రశ్నించిన ఆయన,



..మిగతా 2 లో

## కౌశిక్ రెడ్డిని సస్పెండ్ చేసి అనర్హుడుగా ప్రకటించాలి

- స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు మహిళా కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి
- కౌశిక్ రెడ్డి మహిళను కించపరిచారు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రాంతీయ విభేధాలు సృష్టిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పలు ప్రభుత్వ సంస్థల ఛైర్‌పర్సన్లు, కాంగ్రెస్ మహిళా నేతలు కోరారు. ఈ మేరకు మంత్రుల నివాస ప్రాంగణంలో కార్పొరేషన్ ఛైర్మన్లు బంద్రు శోభారాణి, మరికంటి భవాని, కాల్వ సుజాత, బడంగ్‌పేట నగర మేయర్



పారిజాతరెడ్డి తదితరులు సభాపతి ప్రసాద్‌కుమార్‌ను కలిసి

..మిగతా 2 లో



విద్య,వైద్యం అభివృద్ధికి

## ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం తరఫున హెల్త్ కార్డులు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

3 లో

## తెలుగు రాష్ట్రాలకు మరో రెండు వందే భారత్ రైళ్లు

- సెప్టెంబర్ 15న ప్రారంభించనున్న ప్రధాని
- ప్రజలకు మోడీ వినాయకచవితి కానుక
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రస్తుతం మన దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు డిమాండ్ బాగా పెరిగింది. తక్కువ సమయంలోనే ప్రయాణం, సౌకర్యవంతమైన సీటింగ్ వ్యవస్థ, ఇతర ఫీచర్ల కారణంగా చాలా మంది ఈ రైళ్లలో ప్రయాణించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ఈ రైళ్ల సంఖ్యను మరింత పెంచేందుకు కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే తెలుగు రాష్ట్రాలకు రెండు కొత్త వందేభారత్ రైళ్లు రాబోతున్నట్లు మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. సెప్టెంబర్ 15న దేశ వ్యాప్తంగా 10 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఇందుకోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ కొత్త రైళ్లు సాధారణ రైళ్ల కంటే వేగంగా.. తక్కువ సమయంలో ఎక్కువ దూరం ప్రయాణించేలా రూపొందించబడ్డాయి. ఈ కొత్త రైళ్లను నిత్యం రద్దీగా ఉండే ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు,



కర్నాటక వంటి

..మిగతా 2 లో



# తెలుగు రాష్ట్రాలకు మరో రెండు వందే భారత్ రైళ్లు

**మొదటిపేజీ తరువాయి**

ప్రాంతాలకు కేటాయించనున్నట్లు సమాచారం. అయితే రెండు రైళ్లను మాత్రం తెలుగు రాష్ట్రాలకు కేటాయించనున్నారు.

మోదీ వినాయక చవితి కానుక

తెలుగు ప్రజలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందజేశారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో రెండు కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ హైదరాబాద్, దుర్గ్ విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు.

**వారందరికీ మోదీ పెద్దకొడుకు**

దేశంలో ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. దేశంలో 70 ఏళ్లు పై వయో వృద్ధులందరినీ ఆయుష్మాన్ భారత్ పరిధిలోకి తీసుకొస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఆదాయంతో సంబంధం లేకుండా 70 ఏళ్లు నిండిన వారందరూ ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వంత తీసుకున్న ఈ తాజా నిర్ణయంపై మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న ఈ నిర్ణయంతో 70 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఆయన పెద్ద కొడుకుగా మారాడని తెలిపారు. ఈ పథకంలో భాగంగా వచ్చే రెండేళ్లలో అంటే 202425, 202526లలో కేంద్ర ప్రభుత్వం రూ. 3437 కోట్లు ఖర్చు చేయనుందన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 70 ఏళ్లు నిండిన ఆరు కోట్ల మందికి లబ్ధి చేకూరనుందని, కేవలం పేద వారికి మాత్రమే కాకుండా మధ్యతరగతి, ఉన్నత వర్గాల్లో ఉన్న వారికి కూడా ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పుకొచ్చారు..

**10లక్షల మందికి లబ్ధి**

కేంద్రం తీసుకున్న ఈ తాజా నిర్ణయంతో తెలంగాణలో పది లక్షల మంది వృద్ధులకు లబ్ధి చేకూరనుందని కిషన్ రెడ్డి అన్నారు. కొత్త పథకంలో భాగంగా ఏబీపీఎంజేఏవై(AB PMJAY) కింద 70 ఏళ్లు పైబడిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేకంగా రూపొందించిన కొత్త కార్డులను జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇక వృద్ధుల సంరక్షణ కోసం ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం.. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 90 శాతం తగ్గింపు ధరతో నిత్యవసర వస్తువులు, ఉచితంగా ఐదు కిలోల ఆహార ధాన్యాలను అందిస్తోందన్నారు.

**2018లో ప్రారంభం**

ఇదిలా ఉంటే దేశంలో పేదల వైద్యం కోసం కేంద్ర ప్రభుత్వం 2018 సెప్టెంబర్‌లో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో చేరిన వారికి ఆయుష్మాన్ కార్డును అందిస్తారు. రూ. ఐదు లక్షల వరకు అయ్యే వైద్యాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా 2011 సోషియో ఎకనామిక్ క్యాస్ట్ (SECC) ప్రకారం అర్హులైన పేదలకు ఈ పథకాన్ని వర్తింపజేశారు. అయితే తాజాగా 70 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఈ పథకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది.

# ఇప్పటికీ బీఆర్ఎస్‌లో ఉన్నా

**మొదటిపేజీ తరువాయి**



భాగమున్న మహిళలను చులకన చేయటం కరెక్టేనా అని కేసీఆర్ చెప్పాలన్నారు. బ్రోకర్, కోవర్టును ఊరు మీదకు వదిలారని విమర్శించారు. అమెరికా నుంచి ఫోన్లో హెచ్చరికలు రావటంతోనే.. ఈరోజు కౌశిక్ తగ్గి మాట్లాడారన్నారు. తన భాష గురించి మాట్లాడుతోన్న హరీష్.. గతంలో ఐఏఎస్, ఐపీఎస్‌లపై ఆయన మాటలను గుర్తుచేసుకోవాలన్నారు. "నా ఇంటిపై జెండా ఎగుర వేయటానికి కౌశిక్ ఎవడు? ప్రభుత్వాన్ని డిస్ట్రబ్ చేయటానికే కౌశిక్ రెడ్డి ప్రయత్నాలు. నాపై కౌశిక్ రౌడీయిజం చేయాల్సిన అవసరం ఏంటి? కౌశిక్ గత చరిత్ర హీనం. మహిళా గవర్నర్‌ను అవమానించిన చరిత్ర కౌశిక్ ది. చీర, గాజుల గురించి మాట్లాడి తల్లి, చెల్లి, భార్యను అవమానించాడు. ప్రాంతీయ విభేదాలు తీసుకొచ్చి ఇప్పుడు తప్పించుకుంటున్నాడు. కౌశిక్ మాటలతో ఆంధ్ర వాళ్ళ మనోభావాలు దెబ్బతిన్నాయి. కౌశిక్ రెచ్చగొట్టినందుకే నేను స్పందించాల్సి వచ్చింది. ఈటల రాజేందర్ రెండు చోట్ల పోటీచేయటం వలనే కౌశిక్ రెడ్డి హుజూరాబాద్‌లో గెలిచాడు" అంటూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు



# గాంధీ దమ్ముంటే రాజీనామా చెయ్..

**మొదటిపేజీ తరువాయి**

కేసీఆర్ బాటలో తాము నడుస్తామని అన్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ అరెస్ట్ చేసి నిర్బందించారని, గురువారం పోలీసులు దగ్గరుండి గాంధీకి ఎస్కార్ట్ ఇచ్చి తనను చంపించే ప్రయత్నం చేశారని కౌశిక్రెడ్డి ఆరోపించారు. తనను హత్య చేయాలని స్వయంగా రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఈ విషయంలో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గాంధీతో పాటు 30 మంది గూండాలను సైబరాబాద్ పోలీసులు ఆపలేకపోయారా అని ప్రశ్నించిన ఆయన, ఎమ్మెల్యే గాంధీ మాట్లాడిన భాషను శేరిలింగంపల్లి ప్రజలు, తెలంగాణ సమాజం ఆలోచించాలని కోరారు. భయభ్రాంతులకు గురి చేసేందుకు ప్రజలు గాంధీకి ఓటు వేశారా అని అడిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే గాంధీ పార్టీ కండువా కప్పుకోవాలని అన్నారు. హైదరాబాద్ ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు రేవంత్ రెడ్డి ఒక కుట్ర చేస్తున్నారని, చంద్రబాబు ట్రాప్లో పడి అందరినీ అమరావతి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ను ఎంత దెబ్బ తీస్తున్నారో ప్రజలు ఆలోచించాలని కోరారు. సీఎం సహా మంత్రులు, కాంగ్రెస్ పార్టీ అంతా కేసీఆర్ శిష్యుడు కౌశిక్రెడ్డి స్థాయికి దిగజారారని.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావు అంత స్థాయి రేవంత్రెడ్డికి లేదని వ్యాఖ్యానించారు. ఇక నుంచి రేవంత్రెడ్డి వర్సెస్ కౌశిక్రెడ్డి అని అన్నారు. తనను చంపినా తెలంగాణ ప్రజల కోసం సిద్ధమే అన్న ఆయన, రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగిరేవరకు పోరాడుతూనే ఉంటానని తెలిపారు. కేసీఆర్, తెలంగాణ లేకపోయి ఉంటే రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవారా అని ప్రశ్నించారు.రేవంత్రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ భిక్ష అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు అందరూ వారి గూండాయిజం, రౌడీయిజాన్ని చూశారని, తెలంగాణ ప్రజలు మీపై ఎలా తిరగబడుతున్నారో గమనించాలని సూచించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ నేతలు ఊర్లలో తిరగలేరని అన్నారు. పది నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు తప్పవని, మారిన ఎమ్మెల్యేలు మాజీలు కాక తప్పదని కౌశిక్రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ పెట్టిన భిక్ష ఎమ్మెల్యే పదవులని, దమ్ముంటే రాజీనామా చేయాలని సవాల్ చేశారు.





# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- పాలకుర్తి ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి
- ఝాన్సీ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు
- కాంగ్రెస్ లోకి తాజా మాజీ సర్పంచ్ యాకాంతరావు
- ఆయనతో పాటు కాంగ్రెస్ లో చేరిన 500 మంది





**పాలకుర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని రెడ్డి గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఓ కార్యక్రమంలో పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ వీరమనేని యాకాంతారావు, పాలకుర్తి మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, శాతాపురం మాజీ ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ కన్వీనర్, పాలకుర్తి దేవస్థానం మాజీ డైరెక్టర్ చిక్కుడు రాములు, వల్మిడికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు ప్రభాకర్, దేవరుప్పల మండలం కోలుకొండ తాజా మాజీ సర్పంచ్ కుర్నాల రవితో పాటు మండలంలోని పాలకుర్తి, శాతాపురం, గూడూరు, వల్మిడి, నర్సింగాపురం గ్రామాలకు చెందిన సుమారు 500 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రజలు గుణపాఠం చెప్పినా తీరు మారలేదని విమర్శించారు. ఓటమిని అంగీకరించకుండానే కుట్రలు చేస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీలో చేరే బీఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకుంటున్నాడని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించడం ద్వారా మాజీ మంత్రిని పాలకుర్తి నియోజకవర్గం నుండి శాశ్వతంగా పర్వతగిరికి పంపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవ చేసేందుకే అమెరికా నుండి పాలకుర్తికి వచ్చామని, దోచుకోవడానికి, దాచుకోవడానికి రాలేదని స్పష్టం చేశారు. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భయభ్రాంతులకు గురి చేశాడని విమర్శించారు. అక్రమ కేసులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏనాడు భయపడలేదని, ధైర్యంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సైనికుల వలె ముందుకు సాగారని అన్నారు.

**పాత కొత్త అనే తేడా లేకుండా పని చేయాలి**

పాత కొత్త అనే తేడా లేకుండా కార్యకర్తలందరూ కాంగ్రెస్ గొడుగు కింద పని చేయాలని ఝాన్సీరెడ్డి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేల ప్రకారమే కార్యకర్తలందరికీ ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతి రెడ్డి, తొర్రూరు ప్యాక్స్ చైర్మన్,డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పీసీసీ మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర చైర్మన్ చక్రాల రఘు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి, అనుముల మల్లారెడ్డి, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మాజీ ఎంపీపీలు గద్దం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, మణెమ్మ, ఐలేష్, హరీష్, భాస్కర్ నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ సంపూర్ణ విజయంతో హస్తగతం

- అవిశ్వాస బలపరీక్ష నెగ్గిన కాంగ్రెస్
- సైలెంట్ గా చక్రం తిప్పిన చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి.

**విశాల భారతి-పెద్ద అంబర్పేట్/ఎల్బీనగర్:**



పెద్ద అంబర్పేట్ మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస బలపరీక్ష (శుక్రవారం) ఉదయం 11 గంటలకు జరుగింది. గత నెల 19న మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణం నోటీసులను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ కు అందించారు. మొత్తం 24 మంది కౌన్సిలర్లు ఉండగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపి, సిపిఐ పార్టీ లకు చెందిన 17 మంది కౌన్సిలర్లు గ్యారల శ్రీనివాస్ గౌడ్, వడ్డెపల్లి విద్యావతి, పసలు రాజేందర్, పండు గులు జయశ్రీ, చల్లూరు మురళీధర్ రెడ్డి, జోర్క గీత, ఓరుగంటి సుజాత, చెవుల హరిశంకర్, సిద్దెంకి కృష్ణారెడ్డి, కందాడి అనుపమ, తొండపు రోహిణి, పాశం అర్చన, మండలి కోటేశ్వర్ రావు, రమావత్ పరుశురాం, దండెం కృష్ణారెడ్డి, పబ్బతి లక్ష్మణ్, మద్ది నరేందర్రెడ్డిలు సంతకాలు చేసి అవిశ్వాస పత్రం అందజేశారు. దాంతో జిల్లా కలెక్టర్ ఈ నెల 13న శుక్రవారం అవిశ్వాస బలపరీక్షకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. చైర్ పర్సన్ రేస్ లో ఉన్న పండుగుల జయశ్రీరాజు ఆధ్వర్యంలో 17 మంది మద్దతు గల కౌన్సిలర్లు క్యాంపులో ఉండి, నేరుగా బలపరీక్ష సమావేశంకు రావడంతో ఇబ్రహింపట్నం ఆర్డీవో అనంతరెడ్డి ఆధ్వర్యంలో అవిశ్వాస బలపరీక్ష సమావేశం నిర్వహించారు. అవిశ్వాస బలపరీక్షకు 15 మంది పురపాలక సంఘం సభ్యుల మద్దతు అవసరం ఉండే. కాగ చైర్పర్సన్ ప్రయత్నంలో ఉన్న 8వ వార్డు కౌన్సిలర్ జయశ్రీరాజుకు 17 మంది సభ్యులు మద్దతుగా ఉండడంతో గత కొంత కాలంగా ఉన్న చైర్మన్ పదవికి తెరపడింది. సైలెంట్ గా ఉంటూ చక్రం తిప్పడంలో తనదైన మార్కు చూపెట్టిన చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి కి అందరూ అభినందనలు తెలియజేశారు.

# కౌశిక్ రెడ్డిని సస్పెండ్ చేసి అనర్హుడుగా ప్రకటించాలి

**మొదటిపేజీ తరువాయి**

వినతిపత్రం ఇచ్చారు.చీరలు, గాజులు పంపుతానన్న కౌశిక్ రెడ్డి, తెలంగాణలో సగ భాగంగా ఉన్న కోటి 50 లక్షల మంది మహిళలను కించపరిచారని ఫిర్యాదు చేశారు. మహిళల మనోభావాలు దెబ్బతీసిన ఎమ్మెల్యేను సస్పెండ్ చేసి అనర్హుడుగా ప్రకటించాలని స్పీకర్‌ను కోరారు. ఈ వ్యవహారాన్ని గవర్నర్, మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని పలువురు చైర్‌పర్సన్లు విజ్ఞప్తి చేశారు.

# పోర్ట్ బ్లెయిర్ పేరు.. ఇక నుంచి శ్రీ విజయ పురం

**మొదటిపేజీ తరువాయి**

విజయానికి కూడా ఈ పేరు ప్రతీక అని అన్నారు. 'మునుపటి పేరుకు వలస వారసత్వం ఉంది. మన స్వాతంత్ర్య పోరాటంలో సాధించిన విజయానికి, అండమాన్ నికోబార్ దీవుల విశిష్ట పాత్రకు శ్రీ విజయ పురం ప్రతీక' అని పేర్కొన్నారు.

కాగా, నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేత మన తిరంగ (త్రివర్ణ) పతాకం మొదటి ఆవిష్కరణ జరిగింది ఇక్కడేనని అమిత్ షా తెలిపారు. అలాగే వీర్ సావర్కర్, ఇతర స్వాతంత్ర్య సమరయోధులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సెల్యులార్ జైలు కూడా ఇదే అని అన్నారు. 'మన చరిత్ర, స్వాతంత్ర్య పోరాటంలో అండమాన్, నికోబార్ దీవులకు అసమానమైన స్థానం ఉంది. ఒకప్పుడు చోళ సామ్రాజ్యానికి నావికా స్థావరంగా పని చేసిన ద్వీప భూభాగం నేడు మన వ్యూహాత్మక, అభివృద్ధి ఆకాంక్షలకు కీలకమైన స్థావరంగా ఉంది' అని అమిత్ షా పేర్కొన్నారు.

మరోవైపు ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన బ్రిటీష్ కలోనియల్ నేవీ అధికారి కెప్టెన్ ఆర్చిబాల్డ్ బ్లెయిర్ పేరుతో అండమాన్, నికోబార్ దీవుల రాజధానికి పోర్ట్ బ్లెయిర్‌గా నామకరణం చేశారు. అయితే నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళిగా ఇందులోని 21 దీవుల పేర్లను మారుస్తున్నట్లు 2018లో ప్రధాని మోదీ ప్రకటించారు. రాస్ ద్వీపం, నీల్ ఐలాండ్, హేవ్‌లాక్ ద్వీపాల పేర్లను నేతాజీ సుభాష్ చంద్రబోస్ ద్వీప్, షాహీద్ ద్వీప్, స్వరాజ్ ద్వీప్‌గా మార్పు చేశారు.

# రేవంత్ విసిరే రాళ్లు.. బీఆర్ఎస్ కు పునాధి రాళ్లు

**మొదటిపేజీ తరువాయి**



మొట్టికాయకలు వేసింది. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తారా..? లేదంటే సుమోటోగా కేసు టేకాఫ్ చేకాఫ్ చేస్తామని కోర్టు చెప్పింది. దాన్నుంచి దృష్టి మరల్చడానికి కౌశిక్ రెడ్డి మీద దాడి చేయించి కుట్ర చేస్తున్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ టాక్టిక్స్ చేస్తుంటారు. ఒక సమస్య నుంచి తప్పించుకునేందుకు కొత్త సమస్యలను సృష్టిస్తారు. ఆరు గ్యారెంటీల అమలు గురించి మాట్లాడితే.. దాన్ని మరిపించేందుకు ఒక డ్రామా చేస్తారు. రుణమాఫీపై పోరాడితే హైడ్రా అని ఒక డ్రామా పెట్టిండు. ఖమ్మం వెళ్లి కాంగ్రెస్ ఫెయిల్యూర్‌ను ఎండగడితే రాళ్ల దాడి చేయించారు. పార్టీ ఫిరాయింపుల మీద హైకోర్టు మొట్టికాయలు వేస్తే పీఏసీ నియామకం చేసి డైవర్షన్ చేసిండు. రైతుబంధు ఎందుకు ఇస్తావలే అని అడిగితే కాళేశ్వరం లీక్ అయిందని డ్రామాలు ఆడుతారు. ఎన్ని డ్రామాలు ఆడినా తెలంగాణ ప్రజలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధి కడుతారని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

**మాకేం పోరాటాలు, ఉద్యమాలు కొత్త కాదు..**

రాళ్లతో దాడులు చేయిస్తే భయపడుతారు అని అనుకుంటున్నావేమో.. మాకేం పోరాటాలు, ఉద్యమాలు కొత్త కాదు.. అరెస్టులు అంతకంటే కొత్తకాదు. 14 ఏండ్లు కొట్లాడి జైలుకు పోయినం, లాఠీ దెబ్బలు తిన్నాం.. పదవులను త్యాగం చేసి రాష్ట్రం సాధించాం. అందుకే తెలంగాణ గురించి బాధ్యతగా ఆలోచిస్తున్నాం. ఎన్ని రాళ్లు విసురుతావో విసురు.. ఆ రాళ్లే మళ్లీ మా ప్రభుత్వం రావడానికి పునాది రాళ్లుగా మారుతాయని హరీశ్‌రావు తెలిపారు.

మాకు రాజకీయం ముఖ్యం కాదు.. రాష్ట్రం ముఖ్యం.. పదేండ్ల కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఇటీవల 16వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి వస్తే.. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం చాలా బాధ్యతయుతంగా ప్రభుత్వం కంటే బలమైన వాదన వినిపించాం. కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిన విషయాన్ని ఆర్థిక సంఘానికి వివరించాం. నిధులు కావాలని అడిగాం. కానీ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపించింది. మేం చెప్పినట్టు చెప్పలేకపోయింది. మాకు రాజకీయం ముఖ్యం కాదు.. రాష్ట్రం ముఖ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం కంటే బలమైన వాదన వినిపించాం. అది మాకు తెలంగాణ ప్రజలతో ఉన్న పేగు బంధం. మీరు గృహ నిర్బంధాలు చేసినా మా సంకల్పాన్ని నీరుగార్చలేరు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.



## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- **గణేష్ ఉత్సవాలలో భాగంగా రూ.10 వేలు చందా సమర్పణ**
- **మాల్ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాల్ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. బప్పా యూత్ అసోసియేషన్ మాల్ లో ఇందిరమ్మ కాలనీ గణేష్ నవరాత్రిలో భాగంగా శ్రీకాంత్ గౌడ్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గణేష్ ఉత్సవాలకు చందా రూపంలో రూ. 10 వేలు కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు శ్రీకాంత్ గౌడ్ కి శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దైనందిన జీవితంలో ప్రజలు ఒత్తిడికి గురికాకుండా ధర్మకార్యాల్లో పాల్గొనాలని, సమాజానికి మేలు జరిగే విధంగా పూజాదికాలు, యజ్ఞయాగాలు వంటి ఆధ్మాత్మిక క్రతువులు నిర్వహించాలని సూచించారు. సామాజిక భేదాలకు అవకాశం ఇవ్వకుండా మన ధర్మాన్ని సమైక్యపరచాలని, సమతా భావన పెంచుకోవాలని తెలిపారు. ధార్మిక అంశాలు మన ధర్మాన్ని సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రామలింగం , చిన్నోళ్ళ మల్లేష్ , జింకల శివ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం

- **అన్నదానం నిర్వహించిన రజనీకాంత్ రెడ్డి, సంధ్య దంపతులు**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్ధ నగర్ రోడ్ నెంబర్ వన్ చౌరస్తాలో శ్రీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నాడు రజనీకాంత్ రెడ్డి .సంధ్య దంపతులు, వెంకట్ రెడ్డి చిత్రలేఖ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో, శ్రీ గణేష్ ఉత్సవ సమితి కమిటీ మెంబర్లు, సాయినాథ్, ప్రవీణ్, సంతోష్, సందీప్, సుమన్, భార్గవ్, శ్రావణ్, శివ, నరేష్, శ్రీధర్, శేఖర్, రఘు, అంజిరెడ్డి, కిరణ్, మధు, పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లు షురూ చేయండి

- **రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆదిభట్ల మున్సిపాలిటీ లోని కొంగర కలాన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 17న నిర్వహించే ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా అధికారులతో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 17 మంగళవారం తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించేందుకు శాఖల వారీగా కేటాయించిన పనులను పూర్తి చేయాలని తెలిపారు. గతంలో జరిగిన లోటుపాట్లను గమనించి ముందగానే అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డిఆర్ఓ సంగీత, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, యస్.సి డెవలప్మెంట్ అధికారి రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, సిపిఓ సౌమ్య, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## హెచ్.ఎ.ల్ వినాయకుడు నిమర్జనం

**కూకట్ పల్లి, విశాలభారతి:** హెచ్.ఎ.ల్ లో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నసమారాధన చేశారు. సుమారు మూడు వేల ఐదు వందల మంది (కార్మికులు,ఆఫీసర్స్, అప్రెంటీస్, కాంట్రాక్టు వర్కర్స్) అన్నసమరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించారు. వేలంపాటలో యస్సీ అసోసియేషన్ అధ్యక్షులు పట్టు రమేష్ కుమార్ యాభై ఒకటి వేల రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్నారు. ఏడు రోజులు పూజలందుకున్న వినాయకుడిని కూకట్పల్లి ఐ.డి.యల్ లేక్ లో వినాయకుడిని నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎ.భ్యు యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి,గౌరవ అధ్యక్షులు విజయ్ ప్రసాద్,ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, ఐ.యన్.టి.యు.సి యూనియన్ ప్రధానకార్యదర్శి కర్కనాగరాజు,రాంచందర్, జి.వి. ప్రవీణ్,గణేష్, చంద్రరావు నాయక్,కృష్ణ కాకా,శ్రీనివాస్,చిలుక రాందాస్,అశోక్,కుమార్,నాగరాజు,సురేష్,సత్యనారాయణ, బాబీ,నవీన్,వెంకటేష్,పరమేష్,ప్రవీణ్,వీరశేఖర్ ,ప్రభాకర్ రెడ్డి,సురేష్, రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్ కు బిగ్ రిలీఫ్

- **సీబీఐ కేసులో బెయిల్**
- **ఆరు నెలల తర్వాత తిహార్ జైలు నుంచి విడుదల**
- **కేసుపై బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దన్న కోర్టు**
- **సుదీర్ఘంగా జైల్లో ఉంచడం కరెక్ట్ కాదు**
- **ఈడీ కేసులో బెయిల్ వస్తే సీబీఐ అరెస్ట్ చేయడం ఏమిటి?**

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**




లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు బిగ్ రిలీఫ్ దక్కింది. సీబీఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించిన కేజ్రీవాల్ తాజాగా బయటకు వచ్చారు. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. రూ.10లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్ మంజూరుచేసింది. కేసు గురించి బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించింది. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లొద్దని, అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయొద్దని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ అరెస్టుపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "సుదీర్ఘంగా నిర్బంధించడం అంటే.. వ్యక్తి హక్కులను హరించినట్లే. ఈ కేసులో అరెస్టు సరైందే అయినప్పటికీ.. చేసిన సమయం మాత్రం సరిగా లేదు. ఈడీ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ అరెస్టు చేయడం సమంజసం కాదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రతీ వ్యక్తికి 'బెయిల్ అనేది నిబంధన.. జైలు మినహాయింపు'గా ఉండాలి అని మరోసారి వెల్లడించింది. సీబీఐ పంజరంలో చిలుక కాదని నిరూపించుకోవాలని వ్యాఖ్యానించింది.

మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది.

కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తంచేయడంతో మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈడీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు నుంచి బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ ఆయనను అరెస్టు చేసింది. దీంతో ఈడీ కేసులో ఊరట లభించినప్పటికీ.. ఆయన సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉండాల్సి వచ్చింది.

ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో అరెస్టయిన ఆయనకు శుక్రవారం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. అనంతరం విడుదలకు అవసరమైన ప్రక్రియ పూర్తి కావడంతో బెయిలు మంజూరైన కొన్ని గంటల వ్యవధిలోనే ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. ఆప్ శ్రేణులు, కేజ్రీవాల్ అభిమానులు జైలు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు స్వాగతం పలికారు. వర్షం కురుస్తుండగా.. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన వారందరికీ కేజ్రీవాల్ అభివాదం చేస్తూ కనిపించారు.

**విభజన శక్తులపై పోరాటం.. కేజ్రీవాల్**

ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. "ఇంత వర్షంలోనూ పెద్ద సంఖ్యలో వచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదాలు. నా జీవితం దేశానికే అంకితం. లైఫ్లో ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొన్నా. సత్యమార్గంలోనే నడిచినందు వల్లే దేవుడి ఆశీస్సులు ఉన్నాయి. నన్ను జైలులో పెట్టి మనో ధైర్యాన్ని దెబ్బతీద్దామని కొందరు అనుకున్నారు. కానీ, నేను జైలు నుంచి బయటకు వచ్చాక నా మనోధైర్యం 100 రెట్లు పెరిగింది. భగవంతుడు చూపిన మార్గంలోనే నడుస్తూ.. దేశానికి సేవ చేస్తూనే ఉంటాను. దేశాన్ని విభజించేందుకు ప్రయత్నించే శక్తులపై పోరాటం కొనసాగిస్తాను" అని తెలిపారు.

కేజ్రీవాల్కు స్వాగతం పలికేందుకు జైలుకు వచ్చిన వారిలో ఆయన సతీమణి సునీతా కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవత్ మాన్, ఢిల్లీ మంత్రి అతిశీ, మాజీ మంత్రి మనీశ్ సిసోదియా తదితరులు ఉన్నారు.



## ఉమ్మడి రంగారెడ్డి నల్లగొండ జిల్లా మదర్ డైరీ చైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి

- **చక్రం తిప్పిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ.**

**ఎల్బీనగర్,విశాలభారతి:** ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లా మదర్ డైరీ డైరెక్టర్లుగా కాంగ్రెస్ బలపరిచిన కళ్ళేపల్లె శ్రీశైలం, గుడిపాటి మధుసూదన్ రెడ్డి, పుష్పాల నరసింహులు, బత్తుల నరేందర్ రెడ్డి, రుద్రాల నరసింహారెడ్డి, మండలి జంగయ్య లు ఆరుగురికి ఆరుగురు డైరెక్టర్లు గెలుపొందారు.. దీంతో రేపు జరగబోయే ఉమ్మడి రంగారెడ్డి నల్గొండ జిల్లా మదర్ డైరీ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం వేలుపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి మధుసూదన్ రెడ్డికి అవకాశం ఉంది.

## వరద నష్టం రూ.10,032 కోట్లు

**మొదటిపేజీ తరువాయి**

వరద నష్టంపై అంచనా వేశారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఎం చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. వరదల వల్ల ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి ఇటీవల నివేదిక అందించారు.

**ట్రాఫిక్ ఉద్యోగులుగా ట్రాన్స్ జెండర్లు**

హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతున్న క్రమంలో ప్రభుత్వం సరికొత్త ఆలోచనతో ముందుకు వచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయడంలో ట్రాన్స్జెండర్లను వాలంటీర్స్గా ఉపయోగించుకోవాలని.. హోంగార్డ్స్ తరహాలోనే వారికి కూడా ఉపాధి కల్పించాలని అన్నారు. నగరంలో ఫుట్ పాత్ల అభివృద్ధి, క్లీనింగ్, ట్రాఫిక్ అంశాలపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ వాలంటీర్లుగా సేవలందించేందుకు ఆసక్తిగా ఉన్న ట్రాన్స్జెండర్ల వివరాలు సేకరించాలని.. వారి అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. అటు, ఆర్అండ్బీ టెండర్లు పొంది పనుల్లో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్ట్ 15 రోజుల్లోగా అందించాలని ఆదేశించారు. తప్పుడు నివేదికలిస్తే అధికారులపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ప్రజాపాలన ముసుగులో నియంత పాలన

- **పట్నం పోలీస్ స్టేషన్ ముందు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా**
- **బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు జెర్కొని రాజు విమర్శలు**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ప్రజాపాలన ముసుగులో రేవంత్ రెడ్డి నియంత పాలన కొనసాగిస్తున్నారని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు జెర్కొని రాజు విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు , బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకుల అరెస్ట్ నిరసనగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ముందు బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జెర్కొని రాజు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదనీ , మీరెంత అణిచివేయాలని చూసినా ఉప్పెనలా లేస్తామని అన్నారు. దుర్మార్గాలను, మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం అని కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్ఠానికి హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, బీఆర్ఎస్వి రాష్ట సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్, పార్టీ నాయకులు మండల్ పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ రావు , ముత్యాల వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్య,వైద్యం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం తరపున హెల్త్ కార్డులు**
- **మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి బోధన అందించడమే కాకుండా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. దేశ, సమాజ నిర్మాణం టీచర్లపై ఉందని గుర్తుచేశారు. అందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్గా తీర్చిదిద్దామని ఆయన వివరించారు. ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం తరపున హెల్త్ కార్డులను అందజేస్తామని వెల్లడించారు. నియోజక వర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.

త్వరలో 6వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నామని దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ఫండ్స్ అందోల్ నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అందోల్ నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మక జేఎన్టీయూను, మూడు పాలిటెక్నిక్ కళాశాలలను తెచ్చామన్న ఆయన నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా వివరించారు.

అందోల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి వెల్లిడించారు. రూ.50 కోట్లతో ఆధునిక ఆసుపత్రి ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మెడికల్ కళాశాలల కోసం గత పాలకులు జీవోలు ఇచ్చి రాజకీయంగా వాడుకుంటున్నారు. జీవోలు ఇస్తే మెడికల్ కాలేజ్లు వస్తాయా? అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 8 మెడికల్ కాలేజ్లకు అనుమతులు సాధించామన్నారు.

కుటుంబంలోని ప్రతి వ్యక్తికి హెల్త్కార్డులు అందజేస్తామన్నారు. పెండింగ్లో ఉన్న డీఏలను త్వరలోనే అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఆకుల మనయ్య, అధ్యక్షులు సుబ్బారావు, నిర్మాణ కమిటీ సభ్యులు అందోలు మండల విద్యాధికారి బండి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

- **దైవచింతనతో మానసిక ప్రశాంతత**
- **ఎమ్మెల్యే మందుల సామెల్**

**నూతనకల్, విశాలభారతి:** ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం నూతనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడాతూ.. దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ముఖ్యంగా యువత ముందుండాలని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గణేష్ మండప నిర్వహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి, , చంద్ర రెడ్డి, వాసుదేవ, తదితరులు ఉన్నారు.





# వినాయకులను దర్శించుకున్న 'కాట'

**పటాన్ చెరు,విశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపాలిటీలో వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వినాయక మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌరస్తా వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. జయలక్ష్మీ నగర్ కాలనీలోని వినాయక మండపంలో ప్రతిష్టించిన స్వామివారికి కాట శ్రీనివాస్ గౌడ్ పూజలు చేశారు. కార్యక్రమంలో పటాన్ చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పరమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు రవీందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోండి

- ఎంపీడీఓ రామకృష్ణ

**పినపాక, విశాలభారతి:** మండలంలోని 23 గ్రామ పంచాయతీ పరిధిలో 202 వార్డుల్లో ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రదర్శించామని పినపాక ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన పాత రెడ్డి పాలెం, గ్రామపంచాయతీ పరిధిలో మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు 2024 కి సంబంధించిన ఓటర్ల ముసాయిదా జాబితా గ్రామపంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డు లో, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డు నందు ప్రచురించడం జరిగినదన్నారు. ఓటర్ కార్డులో ఏమైనా తప్పులుంటే సంబంధిత సెక్రటరీలను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, సెక్రటరీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యుత్ మీటర్లు లేని పేదలకు శుభవార్త

**పినపాక, విశాలభారతి:** విద్యుత్ మీటర్లు లేని నిరుపేదలకు విద్యుత్ సంస్థ ( టీఎస్ ఎన్‌పీడీసీఎల్) సువర్ణ అవకాశం కల్పిస్తోందని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు జీఎస్టీతో కలిపి రూ.937లకే గృహాలకు విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని విద్యుత్ శాఖ ఏఈ కావ్య తెలిపారు. శుక్రవారం పొట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోలేం కళ్యాణి గ్రామస్తులకు విద్యుత్ మీటర్ల పై అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది గ్రామాల్లో తిరిగి ఇళ్లకు మీటరు లేని నిరుపేదలను గుర్తిస్తున్నారని తెలిపారు. అర్హులైన పేదలందరూ దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పించారు. 250 నుంచి 500 వాట్ల విద్యుత్ వినియోగించే పేద కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్ కోసం సిబ్బందికి డబ్బులు చెల్లిస్తే చాలు నేరుగా రశీదులు ఇచ్చే ఏర్పాట్లు చేసిందని ఎఈ కావ్య తెలిపారు . విద్యుత్ మీటర్లు లేని వినియోగదారులు ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసు కోవాలని కోరారు. తద్వారా వారు ప్రజా పాలనలో జీరో బిల్లు కోసం దరఖాస్తు చేసుకోవడం ద్వారా గృహజ్యోతి పథకం పొందే అవకాశం ఉందని అదే నెల నుంచి వారికి సున్నా బిల్లు రానుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పాఠశాలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి

**కరకగూడెం, విశాలభారతి:** మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాల ఆకస్మికతనికి నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి దినేష్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో దేవ వర కుమార్, పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, పాఠశాలకు కాంపౌండ్ లేక సరైన రహదారి లేక చాలా ఇబ్బందులు గురవుతున్నామని, ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ. తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఆగిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని ఆయన అన్నారు. పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలని ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తనకు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో దేవ వర కుమార్, కార్యదర్శి శ్రీజ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్ర పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనే గ్రామాల్లో ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా సర్వేలో భాగంగా ఈరోజు పేరూరు పిహెచ్ సి పరిధిలోనే గ్రామాలలో జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమ తెర వాడటం తప్పనిసరి, గ్రామాలలో కుక్కల బెడత ఎక్కువగా ఉండడం వల్ల చిన్న పిల్లలను బయటికి పంపించడం



ప్రమాదకరమని, జాగ్రత్త పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఏఎన్ఎం శారద, సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు

- సీతారామ్ ఏచూరికి సీపీఐఎం నివాళి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని సిపిఐఎం శేరిలింగంపల్లి జోన్ కమిటీ నాయకులు వ్యాఖ్యానించారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి చల్లా శోభన్ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తమను తీవ్రంగా కలిచి వేసిందని అన్నారు. ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి వరకు ప్రజల తరుపున నిలబడి



ఉద్యమాలు చేశారని తెలిపారు.ఎన్ని కష్టాలు వచ్చినా ఎర్రజెండాను వీడకుండా చివరి రక్తపు బొట్టు వరకు ఎర్ర జెండా కోసం నిలబడిన గొప్ప త్యాగమూర్తి అని కొనియాడారు.పార్లమెంట్ లో ప్రజా సమస్యలు లేవనెత్తి ప్రజా వాణి వినిపించిన మహా నాయకుడని గుర్తుచేశారు. కమ్యూనిస్టులే కాకుండా మిగిలిన పార్టీల నాయకులు కూడా సైద్ధాంతిక విభేదాలు ఉన్నా కూడా కామ్రేడ్ సీతారామ్ ఏచూరితో సత్సంబంధాలు కొనసాగించారని తెలిపారు . సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్యం చేయడం కోసం తన జీవితమంతా పోరాడారని అన్నారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జోన్ కమిటీ సభ్యులు వి.మాణిక్యం,కె. కృష్ణ,మధుసూదన్ రావు, శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్టులు పి.అమృత్ గౌడ్, లక్ష్మి నారాయణ,శ్రీనివాస్ ప్రణయ్,ప్రజా సంఘాల నాయకులు గరికపాటి రవి, సంతోష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డి.సత్యానారాయణకు ఓయూ డాక్టరేట్ ప్రదానం

- పేదరికాన్ని జయిస్తూ నాడు గోల్డ్ మోడల్
- నేడు ఓయూ డాక్టరేట్
- పలువురు శుభాకాంక్షలు



**సికింద్రాబాద్, విశాలభారతి:** హైదరాబాద కు చెందిన క్యాపిటల్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు ఛైర్మన్ దాయక సత్యనారాయణ కు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈయన యూజీసీ జె. ఆర్ఎఫ్ లో అర్హత సాధించడం ద్వారా ఉస్మానియా యూ నివర్శిటీలో పీహెచ్ డీ అడ్మిషన్ పొందిన విషయం తెల్సిందే. ఓయూ ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ పర్య వేక్షణలో "చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక తోడ్పాటు అందించటంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ యొక్క పనితీరు "అనే అంశంపై సత్యనారాయణ సమర్పించిన పరిశోధ నాత్మక గ్రంథానికి డాక్టరేట్ లభించినట్లు పేర్కొన్నారు. ఈ పీహెచ్ డీ కి ముందు అయిన ఉస్మానియా. యూనివర్శిటీ క్యాంపస్ నుండి ఎం.కాం, ఎల్ ఎల్ బీ, ఎల్ ఎల్ ఎమ్, ఎంబిఏ, ఎం.ఫిల్ పూర్తి చేశారు.ఈయన తల్లిదండ్రులు జయలక్ష్మి, కృష్ణయ్య చేనేత, మధ్య తరగతికి చెందిన వ్యవసాయ కుటుంబీకులు. స్వస్థలం నారాయణ పురం (గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా, (ప్రస్తుతం తెలగవరం (గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మ జిల్లాలో నివాసం ఉంటున్నారు.మొదటి నుండి తరగతిలో ప్రథమ స్థానంలో ఉండే దాయక.సత్య నారాయణ 1వ , తరగతి నుండి 5 వ తరగతి వరకు నారాయణ పురం గ్రామంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు బి. గంగారంలో . ఇంటర్ మరియు డిగ్రీ సత్తుపల్లి పట్టణంలో పూర్తి చేసినారు, ఇంటర్లో మండల టాపర్ గా నిలిచారు. బీ.కాం. లో జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి బంగారు పతకం అందుకున్నారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ కామర్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. గంగాధర్, డీన్ డి. చెన్నప్ప, చైర్ పర్సన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్, ప్రొఫెసర్ నవీన్ రెడ్డి, ప్రొఫెసర్ జె.రవి తదితరులు సత్యనారాయణను అభినందించారు.క్యాపిటల్ విద్యా సంస్థలకు చెందిన పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, మిత్రులు, కుటుంబ సభ్యులు సత్య నారాయణ కు పీహెచ్ డీ పట్టా సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దాయక సత్యనారాయణ మాట్లాడుతూ. తన ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువులు, సహవిద్యార్థులు, మిత్రులు మరియు తోటి ఉద్యోగులు, అధ్యాపకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ పీహెచ్ డీ పూర్తి చేయడంలో భార్య మరియు క్యాపిటల్ విద్యా సంస్థల డైరెక్టర్ హేమలత ప్రోత్సాహం గొప్పదని కొనియాడారు. డాక్టరేట్ సాధిస్తే నేర్చుకున్న జ్ఞానాన్ని మరింత మంది విద్యార్థులకు పంచొచ్చు. సమాజంలో మరెంతో మందికి ప్రేరణ కూడా కల్పిస్తుందనే ఈయన మాటలు విద్యార్థినీ విద్యార్థులందకీ ఎంతో స్ఫూర్తి 'దాయకం



# ప్రణాళికాబద్ధంగా డివిజన్ల అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి** జిహెచ్ఎంసి పరిధిలోని డివిజన్లను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్, శిశు మందిర్ కాలనీలలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలలో రహదారులు, అంతర్గత డ్రైనేజీల నిర్మాణ పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అఫ్జల్, వెంకటేష్, అజ్మత్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిన్నె భీమయ్య సగర సేవలు మరువలేనివి

- గిన్నె స్మారకార్థం యాదాద్రిలో అన్నదాన సత్రం
- రాష్ట్ర సగర సంగం నాయకులు హామీ.

**కూకట్ పల్లి విశాల.భారతి:** సగర జాతికి కీర్తిశేషులు గిన్నె భీమయ్య సగర చేసిన సేవలు మరువలేనివని సగర సంగం రాష్ట్ర నాయకులు అభిప్రాయపడ్డారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటేశ్వర నగర్ కాలనీలో ఉన్న సగర సంఘం కార్యాలయంలో ఇటీవల అకాల మరణం చెందిన గిన్నె భీమయ్య సగర సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో హాజరైన సగర సంఘం రాష్ట్ర నాయకులు, సగర భగీరథ ఆత్మ గౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్, యాదాద్రి సగర ఉప్పర అన్నదాన సత్ర సంఘం నాయకులు పాల్గొని భీమయ్య సగర గురించి స్మరించుకున్నారు. మూడు దశాబ్దాలుగా సగర కులానికి అనేక హోదాలలో సేవలందించిన గిన్నె భీమయ్యసగర లేని లోటు సగరులకు తీరనిదని అన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరైన గిన్నె భీమయ్య సగర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోశాధికారిగా శ్రీశైల అన్నదాన సత్రం అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రాంతంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రిలో సగర ఉప్పర అన్నదాన సత్ర నిర్మాణానికి సంకల్పించి వ్యవస్థాపక అధ్యక్షులుగా చేసిన కృషి యావత్తు సగర జాతి మరువలేనిదని అన్నారు. గిన్నె భీమయ్య సగర సగర కులానికి చేసిన సేవలు నేడు సగరకుల నాయకులకు ఆదర్శమని కొనియాడారు. భీమయ్య సగర ఆశయ సాధన కోసం భవిష్యత్తులో సగర కులాన్ని సంఘటిత పరిచి ఉన్నత శిఖరాల వైపు తీసుకుపోయే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలని పిలుపునిచ్చారు.గిన్నె భీమయ్య



సగర స్మారకార్థం యాదాద్రిలో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రంలో చిరస్థాయిగా ఉండే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర నాయకులు హామీ ఇచ్చారు. గొప్ప వ్యక్తిత్వంతో పాటు సంఘ సేవలో ముందున్న భీమయ్య సగర నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భీమయ్య సగర కుటుంబ సభ్యులతో పాటు సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, యాదాద్రి సగర ఉప్పర అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కే పి రాములు సగర, రాష్ట్ర సగర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్.బి ఆంజనేయులు సగర, గౌరవ సలహాదారులు రామ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, యువజన సంఘం గ్రేటర్ అధ్యక్షులు సీతారాం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు కొండయ్య సగర, స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ ఎం రాములు సగర జగద్గిరిగుట్ట ప్రాంతీయ సగర సంగం మరియు మహిళా సంఘం యువజన సంఘం సర్వ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నూతన వాహనాలను ప్రారంభించిన మేయర్

**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో నూతన వాహనాలను ప్రారంభించిన మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# 'ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు సీఎం సహాయనిధి పథకం వరంలాంటిదని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య అన్నారు. పురపాలిక పరిధిలోని కమ్మగూడలో వివిధ సమస్యలతో చికిత్స పొందిన నలుగురు లబ్దిదారులకు రూ.1.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఐలయ్య అందజేశారు. సుందరయ్య కాలనీకి చెందిన గొబ్బూరి ప్రవీణ్‌కు రూ.60వేలు, కాట ఆరోగ్యమ్మకు రూ.54వేలు, శంగిశెట్టి రాజేందర్‌కు రూ.45వేలు, పి.సుధకు రూ.16వేల చెక్కును ఐలయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే సదావకాశం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా దక్కిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రావు, వెంకటేష్ యాదవ్, గౌని రాము గౌడ్, సురేష్, మహేష్, వార్డు ఆఫీసర్ గంగాధర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం హైదరాబాద్ ఇమేజ్ డ్యామేజ్ చేస్తుండు

- కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి విశాలభారతి:** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నివాసంలో శుక్రవారం పార్టీ సమావేశానికి బిఆర్ఎస్ పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద జరిగిన ఉద్రిక్త ఘటనను దృష్టిలో పెట్టుకొని కూకట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ముందస్తుగా అరెస్టు చేశారు. ఉదయం మాధవరం కృష్ణారావు ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడ్డ పదిహేనులలో ఎన్నడూ ఇలాంటి ఘటన జరగలేదని కృష్ణ రావు అన్నారు. ఈ ఘటన జరగడానికి పోలీసులు ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని కెసిఆర్ నిలబెడితే రేవంత్ రెడ్డి వచ్చాక హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసేలా చేస్తున్నాడని ఆయన అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి అరికెపూడి గాంధీలు ఒకరు ఒకరు దూషించుకున్న తీరు ఏమాత్రం సరైన పద్ధతి కాదన్నారు. వ్యక్తిగత విమర్శలు చేసుకొని ఇక్కడి రాష్ట్రా ప్రజలకు గానీ హైదరాబాద్ ప్రజలకు గానీ భయభ్రాంతులకు గురిచేసి, ఇష్టం వచ్చినట్టుగా చేస్తామంటే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాయకులు చూస్తూ ఊరుకోమని దయచేసి ఇలాంటి పనులు మానుకోవాలని మాధవరం విజ్ఞప్తి చేశారు.25 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను రౌడీలను దొంగలను తీసుకెళ్లినట్లు 170 కి.మీ దూరంలో తీసుకెళ్లడాన్ని చాలా తీవ్రంగా తప్పు పట్టారు. ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న తీరు ఏమాత్రం సరి కాదన్నారు.



# ఎస్ఐని సన్మానించి కాంగ్రెస్ నాయకులు

**ఆలేరు, విశాల భారతి :** ఇటీవల బదిలీ పై వచ్చిన ఎస్ఐ రజీనికర్ ను ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎస్ఐ శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏజాజ్ ,చింతల ఫణి శ్రీనివాస్ రెడ్డి ,సాగర్ రెడ్డి, విజయ్ కుమార్, జైనొద్దీన్, ముదిగొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్ యాదవ్ కు గవర్నర్ ప్రశంసలు

- సేవా కార్యక్రమాలపై జిష్ణుదేవ్ వర్మ ఆరా
- భవిష్యత్ లో తాను సైతం పాల్గొంటానని హామీ
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సన్మానించిన బిఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శేరిలింగంపల్లి భారాస సీనియర్ నేత, తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ ఛైర్మన్, తెలంగాణ యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత రవీందర్ యాదవ్ ను ప్రశంసించారు. తెలంగాణ సోషియా కల్చరల్ అకాడమీ తరుపున ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్ లో నిర్వహించబోయే సేవా కార్యక్రమాలకు తాను కూడా పాల్గొంటానని రవీందర్ యాదవ్ కు హామీ ఇచ్చారు. శుక్రవారం సోమాజిగూడలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పేద వారికి తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ కు వివరించారు.గవర్నర్ సైతం ఆసక్తిగా సేవా కార్యక్రమాలను, పేదలకు చేస్తున్న మంచిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరింత ఎక్కువగా నిర్వహించాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని, వారికి రవీందర్ యాదవ్ ఆదర్శంగా నిలుస్తున్నారంటూ కితాబిచ్చారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఆసక్తి తనకు సైతం ఉంటుందన్నారు. రవీందర్ యాదవ్ కు మంచి భవిష్యత్ ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు.

# వినాయక మండపంలో బాలగంగాధర్ తిలక్ ఫోటో

- గణనాథునితో పాటు తిలక్ ఫోటోకు పూజలు
- పటాన్ చెరు రామాలయం మండపంలో ఏర్పాటు
- అందరి అభినందనలు అందుకుంటున్న వీరాంజనేయ యూత్ సభ్యులు





**పటాన్ చెరు,విశాలభారతి;** బాల గంగాధర్ తిలక్ ఆశయాలకు అనుగుణంగా పటాన్ చెరు పట్టణంలో మొట్టమొదటిసారిగా వినాయక మంటపంలో బాలగంగాధర్ తిలక్ ఫోటో పెట్టి పూజలు చేయడం హర్షనియం. పట్టణంలోని రామాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మంటప నిర్వాహకులు వినాయక విగ్రహంతో పాటు బాలగంగాధర్ తిలక్ ఫోటోను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్వాతంత్రోద్యమ ఉద్యమ సమయంలో ఓ పదిమంది ఒకచోట చేరితే, బ్రిటిష్ సైన్యం దాడి చేసేది. ఆ దాడి నుండి తప్పించుకొని, భారతీయులను ఏకం చేయడానికి బాలగంగాధర్ తిలక్ గణేష్ చవితి పండుగను ఎంచుకున్నాడు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఆలయాలతో పాటు పురవీధులలో మంటపాలు ఏర్పాటు చేయాలని నిశ్చయించుకున్నాడు. దాంతో వినాయక మంటపాలలో పూజలతో పాటు స్వాతంత్రోద్యమ అంశాలను సైతం చర్చించుకునేవారు. ఆ విధంగా ప్రారంభమైన గణేష్ చవితి పండుగ ఉత్సవాలను ప్రస్తుత తరంలో బాలగంగాధర్ తిలక్ కు సముచిత స్థానం కల్పించి ఉత్సవాలు నిర్వహిస్తున్న వీరాంజనేయ యూత్ సభ్యులు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం. బంటి ఏర్పాటు చేస్తున్న వినాయక మంటపంలో పూజారి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.



# ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం

**మరిపెడ, విశాలభారతి:** మున్సిపాలిటీలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతర రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో హిందీ అధికార భాషగా ఉందని, దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎక్కడికి వెళ్లినా హిందీలో మాట్లాడితేనే కానీ విషయాలు అర్థం కావని చెప్పారు. 1949లో మొదటిసారిగా హిందీని అధికార భాషగా చేయడం జరిగిందని, అప్పటినుండి ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 14న జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. కాబట్టి హిందీ ఉపాధ్యాయులు చెప్పే విషయాన్ని అందరూ జాగ్రత్తగా విని, హిందీ నేర్చుకోవాలని, అందువల్ల దేశవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా కూడా మనకు ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు సురేష్, అనితలు విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న , శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదాబేగం, బాబురావు, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, పద్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# వృత్తిని గౌరవించండి బాధ్యతగా ఉండండి

- ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి
- కొత్త చట్టాలు కటినంగా ఉన్నాయి.

**సూర్యాపేట, విశాలభారతి** వృత్తిని గౌరవించి బాధ్యతగా ఉండాలని, ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, కొత్త చట్టాలు కటినంగా ఉన్నాయని,రోడ్డు ప్రమాదాలు అతి తీవ్రంగా పరిగణిస్తామని సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక పబ్లిక్ క్లబ్ నందు ఆటో డ్రైవర్లకు పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సూర్యాపేట డీఎస్పీ రవి పాల్గొని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు, మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఆటో అనేది ప్రతి సామాన్యుడి రథం, ఆటో డ్రైవర్లు వారి వృత్తిని గౌరవించాలి, ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ,ప్రతి ఒక్కరినీ సురక్షితంగా గమ్యానికి చేర్చాలని అన్నారు. ఆటోలకు చట్టపరమైన అన్ని అనుమతులు కలిగి ఉండాలని , డ్రైవర్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. నిబంధనల మేరకు డ్రైవర్ యూనిఫామ్ ధరించాలని సూచించారు. రోడ్లపై ఇతరులకు ఇబ్బంది కలిగించవొద్దని, ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపొద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలి అన్నారు. ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే ఆటో సీజ్ చేయడం జరుగుతుందని, మహిళల పట్ల అసబ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని,సరదాకు ఆటోలు నడిపే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంగణంలో పరిస్థితులకు అనుగుణంగా ఆటోలు నడపాలని , బస్సులు వచ్చి పోయే మార్గంలో అడ్డంకులు కలిగించవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ సురేందర్, పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం, ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్

- కంపెనీలకు కట్టబెట్టేందుకు చూస్తున్నారు

**సూర్యాపేట, విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, లేబర్ అధికారులు కలిసి తెలంగాణ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నారని దీనితో కార్మిక వర్గానికి ద్రోహానికి పాల్పడుతున్నారని తక్షణమే ఆలోచనను విరమించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్మికుల ఉద్యమాలు నిర్వహిస్తామని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్ టి యు) రాష్ట్ర అధ్యక్షులు గంట నాగయ్య అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు భవన నిర్మాణ కార్మిక సంఘాల జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని ప్రైవేటు, కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకోవాలని చూస్తున్నదని, అదేవిధంగా వెల్ఫేర్ బోర్డులో ఉన్న కోట్లాది రూపాయలను అప్పనంగా కట్టబట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తుందని దీనిని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఆ కంపెనీలకు ఇచ్చే లాభాలను కార్మిక వర్గానికి ఖర్చు చేస్తే అధికారులకు ఏమి నష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్డులో కార్మికులు జమ చేసుకున్న డబ్బులను, సెస్ రూపంలో వసూలు చేసిన నిధులను కార్పొరేట్ సంస్థలకు ధారాధత్తం చేయుటకు కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా నిర్ణయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే వెల్ఫేర్ బోర్డు లోని 2,000 కోట్ల రూపాయలకు పైగా కార్మిక సంఘాల అడ్వైజర్ కమిటీతో ఎలాంటి సంబంధం లేకుండా, చట్ట విరుద్ధంగా విచ్చలవిడిగా దుబార ఖర్చులు చేశారని అన్నారు. ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రసూతి, వివాహ, దహన సంస్కారాల కర్చులకు లక్ష రూపాయలకు పెంచాలని, లేబర్ డిపార్ట్మెంట్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని , కోటి రూపాయల పైగా వ్యయం తో నిర్మించే నిర్మాణాలపై రెండు శాతం సెస్ వసూలు చేయాలని, 68 ఏళ్లు నిండిన కార్మికులకు పెన్షన్లు, వారి పిల్లలకు స్కాలర్షిప్లు, గృహ వసతి, అడ్డాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 18న సూర్యాపేట లేబర్ కార్యాలయం ముందు, సెప్టెంబర్ 23న లేబర్ కమిషనర్ కార్యాలయం హైదరాబాదు నందు ధర్నా నిర్వహించనున్నట్లు దీనికి పెద్ద ఎత్తున తాపీ మేస్త్రిలు, ఎలక్ట్రిషన్లు , రాడ్ బెండింగ్ వర్కర్స్, సెంట్రింగ్ మేస్త్రిలు, పెయింటర్స్, కూలీలు, టైల్స్ మేస్త్రిలు, కార్పెంటర్స్ తదితర కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ మహిళా విభాగం(సి ఐ టి యు)జిల్లా కన్వీనర్ జడ్డు సుజాత, ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి రామ నర్సయ్య, ఒగ్గు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# వెంటనే భూగర్భ డ్రైనేజ్ వెంటనే చేపట్టాలి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్బీనగర్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్లోని ఆంధ్ర కేసరి నగర్ లో భారీ వాహనాల వల్ల భూగర్భ డ్రైనేజ్ మాన్ హోల్ ధ్వంసమై కాలనీవాసులకు ప్రమాదకరంగా మారిందని సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ధ్వంసం అయిన మాన్ హోల్ పరిశీలించి వెంటనే మాన్ హోల్ మరమ్మత్తులు జరిపించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వాహిని, అశోక్ , కైలాష్ సింగ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- సకల దేవతల గణాలకు అధిపతి వినాయకుడు



**సూర్యాపేట, విశాల భారతి** సమాజంలో ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన తప్పనిసరి అవసరమని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మన్నెం సదాశివరెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర పదో వార్డు వెంకటేశ్వర కాలనీ ఏరియాలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద తన కుటుంబ సభ్యులతో కలసి కాలనీ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో కలిసి ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడం మూలంగా ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఆ విఘ్నేశ్వరుడి చల్లని చూపుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాలవరపు కామేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వర్లు, పెద్ది రామచంద్రరావు, కణతల వెంకటేశ్వర్లు, గడ్డం వెంకట్ రెడ్డి, షాదు వెంకటరెడ్డి, మన్నెం సదాశివరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీ

- ఒకరికి తీవ్ర గాయాలు



**సైదాపూర్, విశాల భారతి :** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని మొలంగూర్ సైదాపూర్ ప్రదాన రహదారి సోమారం చౌరస్తా సమీపంలో శుక్రవారం ఉదయం 8:30గంటలకు ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీ కొన్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సైదాపూర్ నుంచి సోమారం ఆదర్శ పాఠశాలకు విద్యార్థులతో హుజూరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శంకరపట్నం గ్రామానికి చెందిన గోదారి సమ్మయ్య, బైరి సుధాకర్ అనే ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు శంకరపట్నం నుంచి సైదాపూర్ మండలంలోని ఆకునూరు ప్రభుత్వ పాఠశాలకు ద్విచక్ర వాహనంపై వెళ్తుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గోదారి సమ్మయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహణంలో హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




# "స్వచ్ఛతా హి సేవా" విజయవంతం చేయాలి

- 17 నుంచి స్వచ్ఛతా హి సేవా -2024 కార్యక్రమం
- గోడపత్రికలు ఆవిష్కరించిన మున్సిపల్ ఛైర్పర్సన్ కప్పరి స్రవంతి చందు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఈనెల 17 నుంచి అక్టోబరు 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛతా హి సేవా 2024 ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్పర్సన్ కప్పరి స్రవంతి చందు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం స్వచ్ఛతా హి సేవా2024 గోడపత్రులను ఆమె ఆవిష్కరించారు. నిర్ధిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని స్వచ్ఛ తాహి సేవా 2024 అమలు చేయాలని ఆదేశించారు. 24 వార్డ్ లలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా వార్డ్ ఆఫీసర్స్ ని ఆదేశించడంతో పాటు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రజలు కూడా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని దిగ్విజయం పర్యాటక ప్రాంతాలు, తదితర జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ స్వచ్ఛతా డ్రైవ్లు జరుగుతాయన్నారు. ఈ డ్రైవ్లలో భాగంగాచెత్తను తొలగించడం, రోడ్లు, కాల్వలు పరిశుభ్రం చేయడం, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అ మున్సిపల్ టిపిఓ దినేష్,అకౌంటెంట్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రణవ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు అందుబాటులో ఉంటారు

- గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల అవగాహన సదస్సు ఏర్పాటు
- పాల్గొని మాట్లాడిన తహశీల్దార్, ఎస్సై

**అనంతగిరి, విశాలభారతి:** శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో వినాయకుని నిమజ్జనం జరుపుకోవాలని తహసిల్దార్ హిమబిందు, ఎస్సై నవీన్ కుమార్, అన్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ గ్రామాల్లో వినాయకుని ఊరేగింపు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని అన్నారు. పర్మిషన్ లేకుండా డీజే లు పెడితే బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. నిమజ్జనం రోజు జాగ్రత్తగా ఉండాలని కమిటీ సభ్యులను కోరారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ జానకిరామ్ రెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శులు మాజీ సర్పంచ్ వెన్నెపల్లి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.




# ఏచూరి ఆశయ స్ఫూర్తితో ఉద్యమిద్దాం కార్మిక రాజ్యాన్ని స్థాపిద్దాం

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి పట్టణంలోని ఎం సి పి ఐ యు, పార్టీ కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాపసభను ఎంసీపీఐయు, పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూఎంతో ఉన్నత చదువులు చదివి విద్యార్థి దశ నుండే వామపక్ష విద్యార్థి ఉద్యమాల వైపు ఆకర్షించబడి, 5దశాబ్దాల క్రితం సిపిఎం పార్టీలో చేరి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసి సిపిఎం జాతీయ కార్యదర్శిగా 3 సార్లు ఎన్నుకోబడి ఈ దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా సోషలిజం, కమ్యూనిజం రావాలని ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు ప్రజలకే తన జీవితాన్ని అంకితం చేసి పని చేసిన మహోన్నతమైన నాయకుడు ఏచూరి అని తెలిపారు. కమ్యూనిస్టు, మేధావి, సైద్ధాంతికవేత్త,పోరాటాల వెలుగు,ప్రజల మనిషి ఏచూరి అని,ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని ,ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేయలేరని తెలిపారు. ఆయన మృతి పట్ల సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, సతీష్, ఆకాష్, వేణు, సురేష్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచులు

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం ,కోలుకొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతా రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి ఆద్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో ఓ వేడుక మందిరంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి కూర్ణాల రవి,వీరమనేని యాకాంత రావులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం,గౌరవం లభిస్తుందని హామీ ఇస్తున్నానని,కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త,నాయకుడు,యువజన నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని బరోసానిచ్చారు.అనంతరం ఝాన్సి రెడ్డిని శాలువాతో సన్మానించిన మాజీ సర్పంచులు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికతతో ఐక్యత

- ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో అన్నదానం
- ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు కిశోర్ ,కోశాధికారి సాయి

**భూదన్ పోచంపల్లి,విశాల భారతి:** ఆధ్యాత్మికతతో ఐక్యత ఏర్పడుతుందని ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు కిశోర్ , కోశాధికారి సాయికుమార్ యాదవ్ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యాదాద్రి - భువనగిరి జిల్లా పోచంపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కిశోర్, కోశాధికారి సాయికుమార్ యాదవ్ మాట్లాడారు. ఆధ్యాత్మికతతో సమాజంలో ఐక్యత, ప్రశాంతత నెలకొంటుందని అన్నారు. గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సత్సంబంధాలు మెరుగవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లింగస్వామి యాదవ్ , మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు



**దేవరుప్పుల, విశాల భారతి** సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి అఖిల భారత కమ్యూనిస్టు ఉద్యమానికి సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిపిఎం నేత సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి జాతీయ రాజకీయాల్లో ముఖ్యంగా కమ్యూనిస్టు ఉద్యమంలో శక్తివంతమైన పాత్ర పోషించారని, ఫాసిస్ట్ శక్తుల నుంచి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని,దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడం కోసం కమ్యూనిస్టు ఉద్యమాన్ని కొనసాగించారని, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతున్న ఈ సంక్లిష్ట సమయంలో ఏచూరి మృతి అత్యంత బాధాకరమని, వామపక్ష శిబిరానికి విషాద సమయమని అన్నారు. ఏచూరి మృతి పట్ల సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ తీవ్రమైన సంతాపాన్ని వ్యక్తం చేస్తుందని, వారి కుటుంబానికి సహజరులకు పార్టీ శ్రేణులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.





# అక్రమ అరెస్టులకు వెనుకడుగు వేసేది లేదు

- బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండల బిఆర్ఎస్ నాయకులను మండల ఎస్సై ఊర సృజన్ కుమార్ ముందస్తు అరెస్టులు చేసారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చింత రవి మాట్లాడుతూ పాడి.కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి చేయడం ప్రజాస్వామ్యని అవమానించడమే ఈ మధ్యలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేసిరి వారిపై కోర్టుకు వెళ్లిన విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుకు కంగుతిన్న కొంతమంది ఎమ్మెల్యే లు మేము పార్టీ మారలేదని,అరికెపుడి.గాంధీ రాజకీయ బ్రోకర్ లాగ మాట్లాడితే అరికే పుడి.గాంధీ మీరు ఇప్పటికైనా ఏ పార్టీలో ఉన్నారో మీడియా సాక్షి గా రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి. కౌశిక్ రెడ్డి ప్రశ్నించినందుకు వారి ఇంటి పై కాంగ్రెస్ పార్టీ గుండాలు, అరికెపుడి.గాంధీ అనుచరులు చేసిన దాడికి నిరసన తెలియజేసే క్రమంలో అధికార బలంతో పోలీసులు యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టు లు చేయడం ప్రజాస్వామ్యన్ని కుని చేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే గా గెలిచి అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంఎల్ఏ లకు రాష్ట్ర హైకోర్టు చెంపపెట్టు లాంటి తీర్పు ఇవ్వడంతో దిక్కుతోచని పరిస్థితిలో కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం ప్రజాపాలన అంటే ఇదేనా అని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీకి ఈ అక్రమ కేసులు కొత్తేమీకాదని,ఎన్ని నిర్బంధాలు అక్రమ కేసులు అయిన ఎదురుకొని ఈ రాష్ట్రన్నీ కుక్కలు చింపిన ఇస్తారుగా చేస్తున్న పాలకవర్గాన్ని మెడలు వంచేదాక వదిలిపెట్టేది లేదని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల పార్టీ నాయకులు గండిపెల్లి.యాకయ్య,మాజీ సర్పంచ్ బానోత్.గేమా నాయక్, వర్రే.మధు, జటోత్.ఆనంద్,నాయకులు బస్వ.రమేష్,భూక్య. మంజ్య,మంత్రు నాయక్,శీల.తిరుమలేష్,లాకావత్. బాపూజీ, వీరచారి, వంకుడొతు. దేవ నాయక్, గుండె. రమేష్, పందేరబోయిన. మధు,మహమ్మద్.యాకుబ్ పాషా,తదితరులు ఉన్నారు.

# డయల్ 100 సేవలను దుర్వినియోగం చేసిన ముగ్గురికి జైలు శిక్ష

- ఎస్సై జాడి.రామకృష్ణ





**ధర్పల్లి విశాల భారతి:** అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు డయల్ 100 సేవలను ప్రవేశపెట్టింది. కానీ కొందరు వ్యక్తులు ఈ సేవలను దుర్వినియోగపరిచినందుకు ధర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతాయి పేట్ గ్రామానికి చెందిన చేప్యాల బాబు, సుంచ రాజు, డి.బి. తాండ గ్రామానికి చెందిన గుగ్లోత్ అనిల్ అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి జిల్లా మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా సెకండ్ క్లాసు మెజిస్ట్రేట్ ఆ ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించడం జరిగిందని.. వినాయక నిమజ్జన ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ధర్పల్లి ఎస్సై జాడి. రామకృష్ణ తెలిపినారు.

# మానవ జీవితంలో భాగమవుతున్న రోబోలు

- గీతం సెమినార్ లో ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ రేఖా రాజా









**పటాన్ చెరు,విశాలభారతి:** ఇళ్ల పరిశుభ్రత నుంచి రిసెప్షనిస్టులు, వెయిటర్లుగా పనిచేస్తున్న సామాజిక రోబోల వరకు మానవ జీవితంలో రోబోట్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రాముఖ్యత పెరుగుతోందని, ఒకరకంగా రోబోట్లు మానవ జీవితంలో భాగమవుతున్నా యని ఐఐటీ హైదరాబాద్ లోని కృత్రిమ మేథ (ఏఐ) విభాగానికి చెందిన డాక్టర్ రేఖా రాజా అన్నారు..గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యంలో ఈనెల 1213 తేదీలలో 'రోబోట్ ఆపరేటింగ్ సిస్టమ్' (ఆర్ వోఎస్)పై నిర్వహించిన రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సెమినార్ లో రోబోటిక్స్ పరిచయం, ఆర్ వోఎస్ ప్రాథమిక సూత్రాలు, సిమ్యులేషన్ (అనుకరణ), విజువలైజేషన్, రోబోట్ ప్రోగ్రామింగ్ వంటి కీలక అంశాలపై బీటెక్ రోబోటిక్స్ అండ్ ఏఐ విద్యార్థులకు అవగాహన ను కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రేఖ మాట్లాడుతూ, మున రోజువారీ జీవితంలో భాగమువుతున్న రోబోట్లు మనం మాట్లాడే భాషను అర్థం చేసుకోవడం, వాటికి అమర్చిన సెన్సార్లు, కెమెరాల ద్వారా సజావుగా ప్రతిస్పందించడం. అవసరమని చెప్పారు. ఈ ప్రక్రియ ఆర్ వోఎస్ ద్వారా ప్రారంభించారని, వాటిని ఈ సెమినార్ ద్వారా విద్యార్థులు. అనుభవ పూర్వకంగా అనగతం చేసుకుని, ఈ అధునాతన వ్యవస్థను ఉపయోగించి రోబోలను అదుపు చేయగలరని అన్నారు. నెదర్లాండ్స్ లోని వాగెనింగెన్ విశ్వవిద్యాలయానికి చెందిన అక్షయ్ కుమార్ బురుసా, ముఖ్యంగా వ్యవసాయంలో రోబోటిక్స్ వినియోగిస్తున్న తీరును వివరించారు. వ్యవసాయంలో తరచుగా కనిపించే సంక్లిష్టమైన, నిర్మాణాత్మకమైన వాతావరణాలను నిర్వహించగల సామర్థ్యం గల రోబోట్లను అభివృద్ధి చేయడానికి ఆర్ వోఎస్ ఎలా. ఉపయోగిస్తున్నారనే దానిపై పలు అంతర్గత విషయాలను ఆయన విద్యార్థులతో పంచుకున్నారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య అతిథులను స్వాగతించి, సత్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు ప్రొఫెసర్ సి.శ్రీనివాస్, ప్రొఫెసర్ సి.ఈశ్వరయ్యల మార్గదర్శనంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఏ. కిరణ్ కుమార్, డాక్టర్ జయప్రకాష్ శ్రీవాస్తవ ఈ రెండు రోజుల జాతీయ సెమినార్ ను సమన్వయం చేశారు. బీటెక్ రోబోటిక్స్ అండ్ ఏఐ విద్యార్థులతో పాటు రోబోటిక్స్ పట్ల ఆసక్తి ఉన్న ఇతర విద్యార్థులు కూడా ఈ చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు.





# హిందూముస్లిం సాగించిన సమరమే తెలంగాణ ప్రజల సాయుధ పోరాటం

**దేవురుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలంలోని కడివెండి గ్రామంలో దొడ్డి కొమురయ్య, కామారెడ్డి గూడెం గ్రామంలో షేక్ బందగీల స్థూపాల వద్ద సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజల సాయుధ పోరాట అమరులందరికి నివాళులర్పించి సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటించిలని పిలుపునిచ్చారు. మొదట కడివెండి గ్రామంలోని వీదులన్నింటా వందలాది మందితో ఊరేగింపు నిర్వహించి, బైక్ ర్యాలీగా కామారెడ్డి గూడెం షేక్ బందగీ స్థూపం వద్దకు చేరి నివాళులర్పించి,తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల పోరాట స్పూర్తితో విప్లవోద్యమాన్ని నిర్మిస్తామని శపథం చేశారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ గడ్డం సదానందం అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకిన పెల్లి వెంకటేశ్వర రావు,పాయం చిన్న చంద్రన్న, ఆవుల వెఃకటేశ్వర్లు, పి వై పుల్లయ్య, సూర్యపేట జిల్లా కార్య దర్శి శివకుమార్, మహబూబాబాద్ జిల్లా రవి వరంగల్ చిర్రా సూరి,పిడిఎస్‌యు,మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటు రంగారావు మాట్లాడుతూ భూస్వామ్య, రాచరిక బానిసత్వంపై తిరగ బడి, భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం మట్టి మనుషులు దొరల గడీల బానిసత్వంపై చేసిన వీరోచిత రైతాంగ సాయుధ పోరాటమని,నైజాం రజాకారు మూకల జమీందారీ ఆగడాలపై సాగించిన సమరమని, ప్రజల తమ పోరాటంతో నాడు గ్రామాల నుండి తరిమేసారని,నైజాం ప్రభువు, భూస్వాముల, జమీం దారుల రక్షకుడని, జమీందారులు వేల, లక్షల ఎకరాల కబ్జాదారులని గ్రామీణ ప్రాంతాన్నీ, రైతాంగాన్నీ తమ చెప్పుచేతల్లో పెట్టుకొని ఆధిపత్యం చెలాయించారని అని అన్నారు. జమీందారీ విధానానికి వ్యతిరేకంగా సాగి, 3000 గ్రామ రాజ్యాల నేర్పాటు చేసుకొని బాని సత్వం నుంచి విముక్తి చేసిందని, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో గ్రామాలలో భూస్వామ్య దురహంకారపు కోరలు విరిచి స్వేచ్ఛా వాయువులు అందించిందని,వెట్టి చాకిరీని రద్దు చేసుకొని,10 లక్షల ఎకరాల భూమిని పంచి పెట్టిందని అని అన్నారు. కమ్యూనిస్టు వీరుల రక్తంతో తెలంగాణ నేల పులకించిందని, అనన్య త్యాగాలు చేసిందని, ఈ పోరాటంలో భూమి కోసం పోరాడి అమరుడుగా తొలి భాగంలో నిలిచిన పేద ముస్లిం రైతు కామ్రేడ్ షేక్ బందగి అని అన్నారు. భూమి కోసం చాకలి ఐలమ్మ కొడవలి పట్టి పోరాడిందని, నాటి నల్లగొండ జిల్లా కార్య దర్శి దేవులపల్లి వెంక టేశ్వర రావు,భీమిరెడ్డి, ఆరుట్ల దంపతులు, నల్ల నర్సింహులు,ఎర్రంరెడ్డి కొండల్ రెడ్డి, మంగలి లింగయ్య, రేషపెల్లి కొండయ్య , చాకలి యాదగిరి, గంగవరపు శ్రీనివాస రావు, వక్కంతుల సూర్యం ఒక్కరా ఇద్దరా! 4 వేల మంది అమరులు, లక్షల మంది పోరాట వీరులు వీరికి కార్మిక నాయకుడిగా ముగ్దుం మొహియిద్దీన్, రాజ బహదూర్ గౌడ్, పత్రికా సంపాదకుడిగా పోరాటానికి బాసటగా నిలబడ్డందుకు చంపబడ్డవాడు షోయబుల్లా ఖాన్ ల త్యాగాలు ఉన్నత మైనవని అని అన్నారు. ఈ పోరాటంలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, బౌద్ధులు, పారశీకులు, జైనులు అందరూ ప్రజా క్షేత్రం వైపు నిలబడ్డ అన్ని మతాలు, అన్ని కులాలు, దళితులు, వ్యవ సాయదారులు, కష్ట జీవులందరూ కలసి చేసిన పోరాటంఇదని,ప్రత్యేకించి పేద ముస్లింలు సైతం ముస్లిం రాజైన నిజాంను తర తరాల బూజు అంటూ, ఎర్రజెండా లెత్తి పోరాడిన పోరాటం ఇదని,అలాంటి పోరాటాన్ని నేడు బీజేపీ, సంఘ్ పరివార్ మూకలు, దేశంలో స్వాతంత్రోద్య మాన్ని వక్రీకరించినట్లే హిందూ, ముస్లింల మధ్య పోరాటంగా చిత్రించే కుటిలత్వానికి పూనుకున్నదని అన్నారు. దాని నాయకత్వ కమ్యూనిస్టు పార్టీని దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో నిజాం రాజు నెహ్రూ పటేల్ మధ్య జరిగిన రాజీ ఒప్పందంతో పటేల్ సైన్యాలు సెప్టెంబర్ 17న తెలంగాణాకు వచ్చాయని,నెత్తురు చుక్క కారకుండా నిజాం లొంగిపోయాడని అన్నారు. అందుకే సెప్టెంబర్ 17 పోరాటాన్ని బూర్జువా పాలక వర్గం అణచడానికి ఎంచుకున్న రోజని, ప్రజా విముక్తి పోరాటా నికి విద్రోహం చేసినరోజని, వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట ప్రాముఖ్యతను చాటి చెపుతూ, జమీందారీ తనం, రాచరికం, రాజ్యం ఎలా కలిసిపోయాయో వివరిస్తూ నేడు కడివెండి, కామారెడ్డి గూడెంల వేదిక నుండి సెప్టెంబర్ 13 నుంచి 18 వరకు వివిధ జిల్లాలలో ప్రచార సభలు జర పాలని కోరుతున్నామని పిలుపు నిచ్చారు.



# త్రిమూర్తి గణేష్ మండలి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమర్చన

**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో త్రిమూర్తి గణేష్ మండలి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గణేష్ మండపం వద్ద సామూహిక కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరీ అనిల్, ఆవుసుల రాము, రాజపాల్, సర్వేష్ ,రాకేష్, మైత్రావరుణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మథర్ డైరీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం

- డైరెక్టర్ ల గెలుపులో తన మార్క్ చూపించిన విప్ బీర్ల

**ఆలేరు, విశాలభారతి:** ఉమ్మడి నల్లగొండరంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం మథర్ డైరీ నార్ముల్ పాలక వర్గం ఎన్నికల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన ఆరుగురు అభ్యర్థులు భారీ మెజార్టీతో డైరెక్టర్లుగా గెలిచారు. ఈ సందర్భంగా హయత్ నగర్ మదర్ డైరీ వద్ద ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, ఆలేరు నియోజక వర్గల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పాల ఉత్పత్తిదారుల చైర్మన్ల సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీబీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఎర్రని సూర్యుడు ఏచూరికి ఘన నివాళులు

**దేవరుప్పుల, విశాల భారతి** విద్యార్థి దశనుంచే ఎర్ర జెండా పట్టీ ఎంతో మంది కామ్రేడ్ లను తయారు చేసిన ఎర్రని సూర్యుడు సిపిఐ(ఎం ) జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం గురువారం అకాల మరణం చెందినందుకు సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ దేవరుప్పుల మండలం, నీర్మాల గ్రామంలో కాసం కృష్ణమూర్తి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంటి వెంకట్ రెడ్డి,పయ్యావుల బిక్షపతి,కాసర్ల మాధవరెడ్డి,యాదిరెడ్డి,వండకొండ్ల చిన్న అంజయ్య,యండి మహిబెల్లి,సింగారపు అయోధ్య,తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్టీలకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని హైకోర్టు ఆర్డర్ జారీ

- హర్షం వ్యక్తం చేసిన సిఆర్టి రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ సోమేశ్వర నాయక్



**మహబూబాబాద్, విశాలభారతి:** ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మినిమం టైం స్కేల్ ఇన్ ఆర్డర్ జారీ చేయడంతో సిఆర్టి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఆర్టి రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ సోమేశ్వర నాయక్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో జారీచేసిన ఉత్తర్వులు ప్రకారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆర్డర్ జారీ చేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే హైకోర్టు ఆర్డర్ ను గుర్తించి ప్రభుత్వం వెంటనే సిఆర్టి లకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరారు. ఈ ఆర్డర్ వార్త విన్న సిఆర్టి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# సావడి రమణకు విప్లవ జోహార్లు

- టైల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్.కె మదార్
- యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ బానోత్ రామ్ సింగ్



**కురవి, విశాలభారతి:** తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు కా"సావడి రమణ అనారోగ్యంతో ఈరోజు ఉదయం 8 గంటలకు మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. రమణ భౌతిక కాయాన్ని తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) నాయకులు సందర్శించి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్.కె మదార్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ బానోత్ రామ్ సింగ్ లు మాట్లాడుతూ కామ్రేడ్ సావడి రమణ అనారోగ్యంతో మరణించడం యూనియన్కి తీరని లోటు అని అన్నారు. అదేవిధంగా రమణ యూనియన్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి కార్మికుల నాయకుడిగా సేవలందించారు. అంతేకాకుండా యూనియన్ నాయకులకు మరియు యూనియన్ కు అండదండలుగా ఉంటూ ఈ ప్రాంతంలో యూనియన్ బలోపేతానికి ఎంతో శ్రమించి కృషి చేశారు. కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాంబాబు, వెంకన్న, ఆది నారాయణ, నజీర్, లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, పాషా, ఏకాంబరం, రాజ్, వీరన్న, శ్రీను, వీరితోపాటు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్కే బాబన్న, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షా లతో సూర్యాపేట జిల్లాలో అపార నష్టం

- రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక



**సూర్యాపేట, విశాలభారతి** జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన నష్టం పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శాఖ ల వారీగా ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ నిబంధనల ప్రకారం రూపొందించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కోదాడ మున్సిపాల్టీలో వరదలతో యర్రమళ్ళ వెంకటేశ్వర్లు, నాగం మురళి కృష్ణ మరణించినారని వారి కుటుంబ సభ్యులకి ప్రభుత్వం తరుపున ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందజేయటం జరిగిందని అన్నారు. పశు సంవర్ధన శాఖ ద్వారా 4 ఎద్దులు, 20 గేదెలు, 3 ఆవులు, 22 గొర్రెలు/మేకలు , 105 కోళ్లు మరణించాయని వాటికి నష్ట పరిహారం కింద 13.085 లక్షల రూపాయలు అంచనా వేయటం జరిగిందని తెలిపారు. హౌజింగ్ శాఖ ద్వారా వరదల వల్ల పూర్తిగా 7 కచ్చా ఇల్లులు కూలినాయన్ని, 2 పక్కా ఇల్లులు, 2 కచ్చా ఇల్లులు తీవ్రంగా దెబ్బతిన్నాయన్ని,28 ఇండ్లు పై కప్పులు గోడలు కూలినాయని,4910 ఇండ్లు పార్శికంగా దెబ్బతిన్నాయన్ని ఇంటికి రూ.16500 చొప్పున 8.16 కోట్ల రూపాయలు నష్ట పరిహారం అంచనా వేయటం జరిగిందని కలెక్టర్ అన్నారు. మత్స్య శాఖ ద్వారా 3 చెరువులలో 71 టన్నుల చేపలు అలాగే 31 పడవలు వరదలో కొట్టుకోనిపోయాయని వాటికి 1.13 కోట్ల రూపాయల నష్ట పరిహారం అంచనా వేయటం జరిగిందని అన్నారు.

వ్యవసాయ శాఖ ద్వారా జిల్లాలో 33 శాతం కన్నా ఎక్కువ పంట నష్టం 9068.72 హెక్టార్ల లో 14.43 కోట్ల రూపాయల పంట నష్టం అంచనా వేయటం జరిగిందని అన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 126 రోడ్ల తాత్కాలిక మారమ్మతులకు 7.21 కోట్లు 61 కల్వర్ట్ లు/బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని వాటికి మరమ్మత్తు చేయుటకు 36.6 లక్షల రూపాయల నష్టం అంచనా వేయటం జరిగిందన్నారు. రోడ్లు & భవనాల శాఖ ద్వారా రాష్ట్ర రోడ్లు 231.90 కి మి రోడ్లు దెబ్బ తిన్నాయని మారమ్మతులకి 1.39 కోట్ల రూపాయలతో అంచనా వేయటం జరిగిందని, గ్రామీణ రోడ్లు 7.10 కి మి దెబ్బ తిన్నాయని వాటిని మరమ్మతులు చేయుటకు 4.26 లక్షల రూపాయలతో అంచనా వేయటం జరిగిందని 14 కల్వర్ట్ లు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మత్తులు చేయుటకు 8.4 లక్షల రూపాయలతో అంచనాలు వేయటం జరిగిందన్నారు. మున్సిపాల్టీలలో 19.58 కి మీ ల రోడ్లు, 12 కల్వర్ట్ లు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మత్తు చేయుటకు 6.32 కోట్ల రూపాయలతో అంచనా వేశారని అన్నారు. విద్యుత్ శాఖ ద్వారా 4461 కరెంట్ స్తంబాలకు గాను 2.23 కోట్లు, 140 కి మీ కండక్టర్ తీగకు 70 లక్షలు, 414 ట్రాన్సపార్మర్స్ మరమ్మత్తులు చేయుటకు 1.80 కోట్లు రూపాయలతో అంచనావేయటం జరిగిందన్నారు. విద్యా శాఖ ద్వారా వరదలతో 4 ప్రాథమిక పాఠశాలలు,1 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,2 కె జి బి వి పాఠశాలలు, 1 యం ఆర్ సి భవనం, 1 సోషల్ వెల్ఫేర్ హాస్టల్, 4 ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ దెబ్బ తిన్నాయని వాటికి మరమ్మతులు చేయుటకు 95.40 లక్షల రూపాయలతో అంచనా వేయటం జరిగిందన్నారు. నీటి పారుదల శాఖ ద్వారా జిల్లాలో 40 మైనర్ ఇరిగేషన్ స్కీమ్ లు, 13 మేజర్ ఇరిగేషన్ స్కీమ్ లు దెబ్బ తిన్నాయని వాటికి మరమ్మత్తులు చేపట్టుటకు 24.30 కోట్ల రూపాయలతో అంచనా వేశారన్నారు.

మిషన్ భగీరథ / త్రాగు నీరు సరఫరా పథకం కింద 16 ప్రదేశాలలో 2420 మీటర్ల పైప్ లైన్లు మరమ్మత్తు చేయుటకు 1.00 కోట్ల రూపాయలు , 2 ప్రదేశాలలో 5 మోటార్లు మరమ్మత్తు చేయుటకు 14.5 లక్షల రూపాయలు అలాగే మున్సిపాల్టిలలో 1765 పైప్ లైన్లు దెబ్బ తిన్నాయని వాటిని మరమ్మత్తు చేయుటకు 26.27 లక్షల రూపాయలు అంచనా వేయటం జరిగిందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు




## డీజే ఆపరేటర్లకు కౌన్సిలింగ్

- సీఐ మహేందర్ రెడ్డి

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ముందు జాగ్రత్తగా మండలంలో ఉన్న డీజే ఆపరేటర్లకు సిఐ మహేందర్ రెడ్డి దేవరుప్పుల పోలీస్ స్టేషన్ కు విచ్చేసి డిజే అధికారులను అందరికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. గణేష్ ఉత్సవాలలో భాగంగా చివరి రోజున జరిగే ర్యాలీలో ఎలాంటి డీజేలు పెట్టకూడదు, ఒకవేళ డీజే ద్వారా ఊరేగింపు చేసినట్లయితే అట్టి డీజేలపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని తెలియజేశారు. అందువలన ముందు జాగ్రత్త చర్యగా డీజే ఆపరేటర్లందరూ పోలీసు వారందరికీ సహకరించగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సృజన్ కుమార్, దేవరుప్పుల పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**కురవి, విశాలభారతి:** కురవి మండలం జడ్.పి.హెచ్.ఎస్ మోదుగుల గూడెం పాఠశాల యందు హిందీ భాష దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇండిపెండెంట్ లక్ష్మా విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ చారి మాట్లాడుతూ హిందీ భాష అనేది మన జాతీయ భాష దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చినా హిందీ అనేది నేర్చుకొని ఉంటే అక్కడే మన గలుగుతారు అని హిందీ భాషలో దేశంలోని ఉత్తరాది రాష్ట్రాల్లో ఉపయోగపడుతుందన్నారు. భారతీయలందరినీ ఏకం చేయడానికి ఒక భాషగా హిందీ ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చదవడం రాయడం పోటీలను నిర్వహించి తరగతి వారీగా ప్రధమ ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాములు, రమేష్, వెంకన్న, సలీం, ఇందిర, రజిత, దీపిక, భాగ్యలక్ష్మి, రమేష్,సునీల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

- ధర్నాలు రాస్తారోకోలు చేస్తారని ముందస్తు అరెస్టులు
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య

**అనంతగిరి, విశాలభారతి:** పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు నయీమ్ ను, ఆ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం, అలాగే అనంతగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి మండల పార్టీ నాయకులను ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలిపారు. కోదాడ, అనంతగిరి మండల నాయకులు, ధర్నాలు, రాస్తారోకోలు, చేస్తారని ముందస్తుగానే బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో మారలేదు, బిఆర్ఎస్ లోనే ఉన్నాను అని చెప్పడంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పందించి మీ ఇంటి ముందు బిఆర్ఎస్ జెండా ఎగరవేసి, కండువా కప్పి కేసిఆర్ వద్దకు తీసుకువెళ్తా అని చెప్పారు. దానిని జీర్ణించుకోలేక అరికెపూడి గాంధీ అతని అనుచరులు కాంగ్రెస్ గుండాలు అందరితో కలిసి కౌశిక్ రెడ్డి ఇంటి మీద కోడిగుడ్లతో టమాటాలతో దాడి చేసి ఇంటిని ధ్వంసం చేసి కౌశిక్ రెడ్డి ను హౌస్ అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పార్టీ నాయకులు ఆందోళనలు చేస్తారేమోనని రాత్రికి రాత్రే హౌస్ అరెస్ట్ చేశారని మండల అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, సుందరబాబు, ఇమ్రాన్ ఖాన్, అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యబోస్, ప్రచార కార్యదర్శి సైదా, మండల నాయకులు వీరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన అంటూ కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుంది

- హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- మాజీ జెడ్పిటిసి అనురాధ పత్యానాయక్

**ఆమనగల్లు, విశాలభారతి :** 'ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని జిల్లా సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ జెడ్పిటిసి అనురాధ పత్యానాయక్ ఆరోపించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. రైతుబంధు, రైతులకు రుణమాఫీ పూర్తి చేయకుండా రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. మహిళలకు మహాలక్ష్మి పేరుతో రూ.2500, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ తో పాటు తులం బంగారం ఇవ్వలేదని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కాలయాపన చేస్తుంది అన్నారు. హామీలు అమలు చేయకుండా ప్రజలను తప్పుదారు పట్టిస్తూ పథకాలు అమలు చేయకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ రాష్ట్రంలో రాజకీయంగా ప్రజల దృష్టిని మారాల్చే ప్రయత్నం చేస్తూ తెలంగాణలో ప్రజాపాలన అంటూ ప్రజలను మోసం చేస్తూ శాంతియుతంగా ఉన్న తెలంగాణలో అక్రమ అరెస్టులు చేస్తూ ప్రభుత్వాన్ని నడపలేని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు, సురేందర్ రెడ్డి, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సరిత పంతునాయక్, గుత్తి బాలస్వామి, మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు



## వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రోజున నిజామాబాద్ డాక్టర్లచే ఒళ్లు నొప్పులు,ఎముకల నొప్పులతో బాధ పడుతున్న వారికి వైద్య పరీక్షలు అందించి ఉచితంగా మందులు ఇవ్వనున్నారు కావున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుశాంత్ రెడ్డి తెలిపారు.



## తెలంగాణలో వికృత రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారు

- మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**ఆమనగల్లు, విశాలభారతి :** తెలంగాణలో వికృత రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డికి పాలన అనుభవం లేక బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు సమాధానం లేక వికృతమైన రాజకీయాలకు తెలియలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఏనాడు ప్రతిపక్ష నాయకుల పై దాడి జరగలేదని సూచించారు. ఇవాళ హరీష్ రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి భారీ ర్యాలీగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి రాస్తారోకో చేపట్టగా, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. శాంతియుతంగా నిరసన తెలుపడానికి బయలుదేరిన తమను పోలీసులు అక్రమ అరెస్టును పోలీస్ స్టేషన్ తరలించడాన్ని నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో పోలీస్ స్టేషన్ ముందల్నే నాయకులు ధర్నాకు దిగారు. ఈ సమయంలో పోలీస్ స్టేషన్ ముందు పోలీసులకు, బీఆర్ఎస్ నాయకులకు తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలపై దాడి పక్క సీఎం రేవంత్ రెడ్డి ప్లానేనని మండిపడ్డారు. వెంటనే ఈ వికృతమైనటువంటి రాజకీయాలకు తెరదించకపోతే త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్,రైతు కోఆర్డినేటర్ వీరయ్య ,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపిటీసీలు లచ్చి రామ్ నాయక్,రంగయ్య, ప్రియా రమేష్,మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్,యాదయ్య, నరసింహ గౌడ్,లోకేష్ నాయక్,సులోచన సాయిలు, కృష్ణయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

- సీఐ బన్సీలాల్

**మంచిర్యాల విశాల భారతి** మంచిర్యాల 17 వ తేదీన నిర్వహించబోయే గణేష్ నిమజ్జనంలో భాగంగా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉండేందుకు గాను మంచిర్యాల పట్టణం నకు చెందిన రౌడీ షీటర్స్ అందరికి పోలీస్ స్టేషన్ నందు కౌన్సెలింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. పట్టణంలో నిమజ్జనం రోజు వారి ద్వారా ఏదైనా సమస్యలకు ఆస్కారం ఉండకూడదు, ఎలాంటి గొడవలలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడమేగాక పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుంది అని, సీఐ బంచిలాల్ హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పోలీస్ స్టేషన్ సీఐ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవాలి

- సుఖ ప్రసవం కావాలంటే పోషకాహారం తీసుకోవాలి
- ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి

**డోర్నకల్, విశాల భారతి:** మరిపూడి మండలం ఎల్లంపేట సెక్టర్ లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నిర్వహిస్తున్న పోషణ మాస కార్యక్రమం ఎల్లంపేట సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో ఎజడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యకరమైన, ఆహారం తీసుకుంటే రక్తపోటు తగ్గకుండా, వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని అన్నారు. ఆకు కూరగాయలలో ఉండే విటమిన్,ల గురించి బాలికలకు వివరించడంతోపాటు, ఎనిమీషియా, ఆరోగ్య లక్ష్మి, భోజనం అన్ని విషయాలపైన అంగన్వాడీ టీచర్లు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయ, నవనీత, సుమతి, జానకి, జడ్.పి.హెచ్.ఎస్ బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు సమయ పట్టిక ఏర్పాటు

- తహసిల్దార్ నాగప్రసాద్

**కరకగూడెం, విశాలభారతి:** మండలం పరిధిలోని ప్రధాన కేంద్రం నందు ఆర్టిసి బస్సు సమయపట్టికను ప్రజల సందర్శనార్థం తహసిల్దార్ నాగప్రసాద్ ప్రత్యేక చొరవతో ఆర్టీసీ డిఎంతో కలిసి బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ఆర్టీసీ బస్సు ఏ సమయాలలో వస్తుందో తెలియక ఇబ్బందులకు గురవుతున్నారని తమ దృష్టికి రావడంతో ఆర్టీసీ ఎండి తో మాట్లాడి అనేక సందర్భాలు ఆయనను కలిసి మండలంలో స్టాపుల వద్ద సమయపట్టికను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీ గ్రామమైన ఏజెన్సీ ప్రజలకు మెరుగైన సేవలందించే ఉద్దేశంతో ప్రజలకు ఉపయోగపడే పనులు చేపడుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, మారుతి తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీ కానీ రైతుల కుటుంబ నిర్ధారణ వివరాలు స్వీకరణ

**మండల వ్యవసాయాధికారి శ్రావణ కుమారి**

**చింతపల్లి విశాల భారతి** చింతపల్లి మండల కేంద్రంలో చింతపల్లి రైతు వేదికలో రుణమాఫీ మూడవసారి కూడా కానీ రైతుల నుంచి వారి కుటుంబ నిర్ధారణ వివరాలను శుక్రవారం వ్యవసాయ అధికారులు రైతుల నుండి స్వీకరించారు. రైతు వేదికకు కుటుంబ నిర్ధారణ దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన రైతులు తమకు ఏ కారణం చేత రుణమాఫీ కాలేదు అని రెండు లక్షల రుణమాఫీ చేస్తన్న ప్రభుత్వం మాఫీ చేయకుండా చిన్న చిన్న లిటికేశన్స్ పెట్టి రైతులను కార్యాలయాల ను చుట్టూ తిప్పుకోవడం చాలా బాధగా ఉందని వాపోయారు. ఇప్పటికైనా మాట ఇచ్చిన ప్రభుత్వం 2 లక్షలు రుణమాఫీ చేస్తే బాగుంటుందని అధికారులతో అన్నారు. రైతులు ఎవరు కూడా ఆధైర్యపడవద్దనీ మీరు ఇచ్చిన దరఖాస్తులు మేము సంబంధిత అధికారులకు చేరవేస్తాం అని అధికారులు రైతులతో అన్నారు. ఈ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఏఈఓలు అరుణ శ్రీలత మౌనిక రైతులు ఉన్నారు

## అధికారుల నిర్లక్ష్యంతో ఎండిపోయిన ఉల్లంపల్లి చెరువు

- తూములు లీకేజీ అయినా పట్టించుకోని వైనం..

**చిగురుమామిడి, విశాల భారతి** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండుకుండలా ఉంటే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి పెద్ద చెరువు మాత్రం అధికారుల నిర్లక్ష్యంతో నీళ్లు లేక వేలవేలబొతుందని గ్రామానికి చెందిన కొత్తపెల్లి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంతో మంది రైతులకు అన్నంపెట్టే చెరువు ఎండి పోవడం బాధాకరంగా ఉందన్నారు.ఈ చెరువుకు 2తూములు ఉన్నాయని ఒకటి మధ్యన,రెండవది చివరకు ఉందని రెండు తూముల నుండి నీరు పూర్తిగా వెల్లిపోవడం బాధాకరం అని అన్నారు.ప్రభుత్వ అధికారులు,నీటి పారుదల శాఖవారు తక్షణమే స్పందించి రెండు తూములను పూర్తిగా మూసి నీళ్లు నిలువ ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు .

# గడువులోగా పెండింగ్లో ఉన్న ధాన్యాన్ని మిల్లర్లు ఇవ్వాలి

- రోజుకు 40 ఏసీకేల బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి




**వనపర్తి, విశాల భారతి:** ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు మిల్లర్లు ఇవ్వాల్సిన ధాన్యం రోజుకు 40 ఏ.సి. కె లు ఇచ్చే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. గురువారం కలక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో బియ్యం అప్పగింత పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ఏ రైస్ మిల్లు ఎంత ధాన్యం అప్పగించింది ఇంకా ఇవ్వాల్సిన ధాన్యం ఎంత అనే దానిపై మిల్లువారిగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికీ జిల్లా నుండి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లై శాఖకు ఇవ్వాల్సిన ధాన్యం చాలా పెండింగ్ ఉందని అందువల్ల వచ్చే 20 రోజులు రోజుకు 40 ఏ.సి.కే ల చొప్పున బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డి.టి. లను ఆదేశించారు. ఇందులో ఉప్పుడు బియ్యం రోజుకు 15 ఏ.సి. కె లు ఇచ్చేవిధంగా సివిల్ సప్లై అధికారి, డి.యం సివిల్ సప్లై బాధ్యతలు తీసుకోవాలని, మిగిలిన 25 ఏ.సి.కే ల మూడి బియ్యం బాధ్యతలను ముగ్గురు డి.టి లకు అప్పగించారు. బియ్యం బాగా ఇచ్చే మిల్లులకు ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుందని, ఇవ్వని రైస్ మిల్లులు బ్లాక్ లిస్టులో ఉంచడం జరుగుతుందన్నారు. సెలవుతో సంబంధం లేకుండా ప్రతి రోజూ 40 ఏ.సి. కె ల ధాన్యం ఎఫ్.సి.ఐ కి వెళ్ళేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. షేక్ ఇర్ఫాన్, డి.టి.లు, తహసిల్దార్ మదన్ మోహన్ పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసిన దివాకర్ గౌడ్



**కల్వకుర్తి, విశాల భారతి:** కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ను బిజెపి యువ నాయకుడు దివాకర్ గౌడ్ గురువారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ, పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ పై చర్చించినట్లు తెలిపారు.

# అయోధ్య బలరామ ఆకృతిలో గణేష్ విగ్రహం ఏర్పాటు



**వేల్పూర్ విశాల భారతి:** వేల్పూర్ మండల కేంద్రం లోని మహా యూత్ ఆధ్వర్యంలో అయోధ్య బలరామ ఆకృతిలో గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయోధ్యలో ఏ విధంగా బలరాముని విగ్రహం ఉందో అదే విధంగా ఉట్టిపడేలా విగ్రహాన్ని, డెకరేషన్ చేసి ఔరా అనిపించారు. మహా యూత్ వారు ప్రతి సంవత్సరం భిన్నంగా కార్యక్రమాలు నిర్వహించడం వేల్పూర్ మండల కేంద్రంలో ఒక సంతోషకరమైన విషయమని గ్రామస్తులు కొనియాడారు. ఇట్టి విగ్రహాన్ని బొంబాయి నుండి తీసుకువచ్చినట్లు మహా యూత్ సభ్యులు తెలిపారు. వీరు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా యూత్ వారు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇట్టి కార్యక్రమాలలో హిందూ సాంప్రదాయ ఉట్టి పడేలా నిర్వహించడం ఆనందదాయక విషయమని గ్రామస్తులు కొనియాడారు.



# సీతారాం తండాలో నిత్యవసర వస్తువులు పంపిణీ


**డోర్నకల్, విశాలభారతి:** మరిపెడ మండల ఆకేరు వాగు ముంపుకు గురైన సీతారాం తండావాసులకు, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. సీతారాం తండలో ఉన్న 50 కుటుంబలకు నిత్యవసర వస్తువులు మాజీ ఎంపీటీసీ నామ, శోభారాణి, పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో తన వంతు సహాయంగా మానవ దృక్పథంతో సహాయం అందించిన ఇస్లావత్ నగేష్‌ను మాజీ ఎంపీటీసీ తండావాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య ,మహేష్ ,జి రెడ్డి ,రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఏచూరి ప్రస్థానం ప్రత్యేకమైనది

**శాలిగౌరారం, విశాలభారతి:** వామపక్ష యోధుడు, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల భైరవునిబండ గ్రామ మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సీతారాం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జాతీయ స్థాయికి ఎదిగిన అతికొద్ది మంది తెలుగువారిలో ఏచూరి ప్రస్థానం ప్రత్యేకమైనదని అభిప్రాయపడ్డారు. నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీతో కలిసి 200414 వరకు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర వహించాడు.భారతదేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారు లేకపోవడం దేశ రాజకీయాలకు తీరని లోటు అన్నారు.

# మొదలైన కూల్చివేతలు




- హైడ్రా తరహాలో వాడ్రారాలంటూ ముందుగా విశాల భారతీ దినపత్రికలో కథనం
- నాలా, బఫర్ జోన్ ఉన్న ఇండ్లను కూల్చివేతపై నోటీసులు జారీ..
- 17 మందికి ఇంటి యజమానులకు నోటీసులు
- అక్రమంగా నిర్మించిన వారిలో మొదలైన గుబులు
- నోటీసులు ఇచ్చిన యజమానులు లోకల్ బాడి కలెక్టర్ వినతులు.

**వనపర్తి,విశాలభారతి:**

హైడ్రా తరహాలో వాడ్ర రానున్నట్లు ముందస్తుగానే అంచనా వేసి విశాల భారతి తెలుగు దినపత్రికలో శీర్షిక కథనం ప్రచురించింది. తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో జిల్లాలో ఉన్న నాలా, బఫర్ జోన్, ఎఫ్ టిఎల్ వంటి పరిధిలో ఉన్న వాటిని కూల్చివేతకు యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడంతో వనపర్తి జిల్లాలో అక్రమంగా కట్టిన అక్రమదారులకు వణుకు పుడుతుంది. (వనపర్తి డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ (ప్రొటెక్షన్) అమలకు శ్రీకారం గురువారం మొదలైంది. ఇప్పటికే ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీస్ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. నల్లచెరువు పరిధిలో ఉన్న బఫర్ జోన్ లో ఉన్న అక్రమ వెంచర్ కు సంబంధించిన చెరువుకు ఆనుకొని ఉన్న ప్రహరీ గోడను కూల్చివేశారు. మున్ముందు మరి ఎన్ని కూలుస్తారో అన్న భయంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డగోలుగా డబుల్ రిజిస్ట్రేషన్లు చేసి కాజేసిన చేసిన డబ్బు సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించిన వారి ఆశలకు నీళ్లు చలినట్టయింది.

**స్థానిక ఎమ్మెల్యే కార్యరూపం దాల్చే ఛాన్స్ ఉందన్న కామెంట్ నిజమైంది...!!**

బిఆర్ఎస్ నాయకులు దశాబ్ద కాలంగా అడ్డగోలుగా దేవాదాయ భూములు, చెరువులో ఉన్న బఫర్ జోన్, నాలాలు , ఎఫ్ టి ఎల్ పరిధిలో వాటిని ప్రోత్సహించినందు వల్లే భారీగా కూర్చున వర్షాలకు వరదల్లో ముంపుకు గురవుతున్నామని అలాంటి అక్రమ కట్టడాలకు హైడ్రాక్ తరహా లాంటి వాడ్రా త్వరలో కార్యరూపం దాల్చే ఛాన్స్ ఉందని కామెంట్స్ చేసిన స్థానిక ఎమ్మెల్యే మేఘ రెడ్డి మాట నిజమైంది. ఇప్పటికే మరికుంట పరిధిలో వెంచర్లో కొనుగోలు చేసి ఇల్లు కట్టుకున్న యజమానులకు 11 మందికి నోటీసులు జారీ చేయడం జరిగిందని, అలాగే తాళ్లచెరువులో ఆరు మంది ఇంటి యజమానులకు నోటీసు జారీ చేసామని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. మిగతా వాటిని కూడా కూల్చేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆక్రమణదారులు , రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ నాయకులు కొందరు ఇప్పటికే ఎమ్మెల్యేను కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏదేమైనాప్పటికీ ఎవరిని ఉపేక్షించడకుండా పార్టీలకు అతీతంగా హైడ్రా లాంటి సమస్య ఉండడంవల్ల భవిష్యత్తుకు మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. చెరువులను, కుంటలను అన్యకాంతం అవుతున్న భూములను ప్రభుత్వం పరిరక్షించేందుకు ఈ తరహాలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.



## హైడ్రాలో కూల్చివేతలు..జిల్లాలో ప్రకంపనలు

- హైడ్రా తరహా వాడ్రా కావాలంటున్న జిల్లా వాసులు.
- ప్రజల ఆంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం అడుగులు
- త్వరలో కార్యరూపం దాల్చే ఛాన్స్ ఉందన్న ఎమ్మెల్యే మేఘరెడ్డి
- చెరువుల ఎఫ్ టీఎల్, దేవాదాయ భూములు.
- బఫర్ జోన్ పరిధిలో వేల సంఖ్యలో నిర్మాణాలు
- అక్రమ కట్టడాలపై నోరుమెదపని అధికారులు.
- గత ప్రభుత్వం ప్రజాప్రతినిధులు.
- హైడ్రాస్ పరిణామాలతో అక్రమ నిర్మాణాలు చేపట్టే కట్టడదారుల వెన్నెలో వణుకు
- చరిత్రక గొలుసుగట్టు చెరువులను కాపాడాలంటున్న ప్రజలు.

పట్టణంలో ఈదుల చెరువు పరిధిలో బఫర్ జోన్ లో విల్లాల అక్రమ నిర్మాణం

2020 సెప్టెంబర్ నెలలో భారీ వర్షా లకు రావడంతో పట్టణమంతా జలమయమై చాలా ఇండ్లు నీటిలో మునిగాయి ఆ దృశ్యాలు

ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

విశాల భారతి
Main Edition Page 4 29 Aug 2024
https://epaper.vishalabharati.com/clip/43134



# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**సూర్యాపేట, విశాలభారతి:** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కౌన్సిలర్ లు కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, 32వ వార్డు కౌన్సిలర్ జహీర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మణ కళ్యాణ మండపం సమీపంలో 31వ వార్డు లో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద గణపతి నవరాత్రుల మూడో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం దాత బోగ హరీష్, సుమలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విఘ్నాలు తొలగించే వినాయకుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలతో పాటు అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా కరుణించాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వరకాల ఓంకార్, పవన్ చారి, చంద్రశేఖర్, సూర్య ప్రకాష్, బిక్షం నాయక్, బ్రహ్మాండ్లపల్లి సంతోష్, వెంకట్రావు, అహ్మద్ పాషా, వెంకన్న, విష్ణు, అదిల్, భార్గవ్, శ్రీనివాస్, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి మరణం సీపీఎం ఉద్యమానికి తీరని లోటు

**జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి :** గత నెల 19 నుండి చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సిపిఐఎం భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆకస్మిక మరణం సిపిఎం పార్టీ ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటుఅని భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని విద్యార్థి దశ నుండి ఈరోజు వరకు విరామం ఎరగక విప్లవ సాధన కోసం అనేక ఉద్యమాల రూపకల్పన చేస్తూ ప్రత్యక్ష పోరాటాల్లో భాగస్వాములై సమ సమాజ స్థాపన కోసం సాగిన ఏచూరి ప్రస్థానం చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు అందరూ అలుపెరుగని పోరాటాలు ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, దండ వెంకటరెడ్డి, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, కొప్పుల రజిత, జిల్లపల్లి నరసింహారావు, మద్దెల జ్యోతి, మేకన బోయిన శేఖర్, సైదమ్మ, చిన్నపంగా నరసయ్య, నాయకులు ములకలపల్లి రాములు, వల్లపు దాసు సాయికుమార్ పాల్గొన్నారు.



# బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

**భీమదేవరపల్లి, విశాల భారతి:** బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ప్రారంభించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. అధిష్టానం నిర్ణయించిన సభ్యత్వాల కంటే అదనంగా చేసేందుకు మండల నాయకులతో ఇంటింటికి తిరుగుతూ పార్టీ సభ్యత్వ నమోదు కోసం అహర్నిశలు కష్టపడి సభ్యత్వ లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా సింగ్ ,సారయ్య, కిషన్, సదానందం, శ్రీనివాస్ ,రాజు, రమేష్ , రవీందర్, సదానందం, మల్లారెడ్డి, ప్రతాప్, కర్ణాకర్, సాయి పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద అన్నప్రసాద కార్యక్రమాలు



**వేల్పూర్ విశాల భారతి:** వేల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాల వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. వేల్పూర్ మండల కేంద్రంలోని గాంధీ గణేష్ ఆధ్వర్యంలో అలాగే పోచంపల్లి గ్రామంలో శ్రీరామ్ యూత్ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి హోమాలను నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే పడగల్ అంక్సాపూర్, కుకునూరు, కోమన్ పల్లి, తదితర గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐదే

**భీమదేవరపల్లి, విశాల భారతి:** పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐదేనని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళ పల్లి శ్రీనివాస్ రావు అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు గురువారం మండలం లోని ముల్కనూర్ స్వతంత్ర సమరయోధుల భవనంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచ చరిత్ర కలిగిన తెలంగాణ సాయుధ పోరాటంను వక్రీకరించి, అసత్య ప్రచారం చేసే ఆర్ఎస్ఎస్ బిజెపి తిప్పి కొట్టండి అని పిలుపు నిచ్చారు. తెలంగాణలోని ప్రతి పల్లెలో గ్రామాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర ప్రజలకు తెలుసు అని అసత్య ప్రచారం చేస్తున్న బిజెపి,ఆర్ఎస్ఎస్ లాంటి వారికి వేన్నతో పెట్టిన విద్య అని అన్నారు. తెలంగాణలో నిజాం నిర్లక్ష్యపు తత్వానికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల గడిలా పాలన నుండి గ్రామ గ్రామాల సంఘాలుగా ఏకమై లక్షల మంది తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన 4500 రక్త తర్పణతో పది లక్షల ఎకరాల భూమిని పంచి,3000 గ్రామాలను విముక్తి చేసిన ఘనత సిపిఐదే అన్నారు. సాయుధ పోరాటంలో పాల్గొన్న షేక్ బందగీ, సోయబుల్లాఖాన్, సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చిన మక్ ధూమ్ మొయినుద్దీన్ లాంటి వారు ముస్లింలేనని తమ జీవితాలను త్యాగం చేశారని శ్రీనివాసరావు గుర్తుచేశారు. అనంతరం మండలంలోని స్వతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, బోజ్జపూర్ వెంకటయ్య, కోటపాక రవి, ఆదరి రమేష్, సంజీవరెడ్డి, కిషన్, రాజనరసు తదితరులు పాల్గొన్నారు.

# ఇతర దేశాలలో ప్రీమియర్ కానున్న తొలి ఇండియన్ మూవీ దేవర




మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అనేక సంచలనాలను క్రియేట్ చేస్తోంది. అభిమానులు సహా అందరూ ఎంతో ఆతృతగా ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్.రత్నవేలు, ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ సాబు శిరిల్ వంటి స్టార్ టెక్నీషియన్స్ ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. దేవర రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో 'దేవర పార్ట్ 1'లోని సాంగ్స్ అన్నీ చార్ట్ బస్టర్‌గా నిలిచాయి. రీసెంట్‌గా ముంబైలో గ్రాండ్ లెవల్లో ట్రైలర్‌ను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఈ ట్రైలర్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. అన్నీ భాషల్లో కలిపి మిలియన్స్ వ్యూస్‌తో ట్రైలర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. దీంతో ఇప్పటికే సినిమాపై ఉన్న అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్నాయి. డిఫరెంట్ ప్లానింగ్‌తో సాగుతోన్న ఈ మూవీ ఎక్స్‌పెక్టేషన్స్ రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేవర ప్రీమియర్ షోను సెప్టెంబర్ 26 సాయంత్రం ఆరున్నర గంటలకు బియాండ్ ఫెస్ట్‌లో హాలీవుడ్, లాస్ ఏంజిల్స్‌లోని ఐకానిక్ ఈజిప్షియన్ థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. బియాండ్ ఫెస్ట్ ఘనమైన సినిమా చరిత్రను కలిగిన ప్రతిష్ఠాత్మకమైన సినిమా వేదిక. ఇలాంటి వేదికలో రెడ్ కార్పెట్ ఈవెంట్ జరగటం గొప్ప విషయం. అలాగే ఇక్కడ ప్రీమియర్ కాబోతున్న తొలి ఇండియన్ సినిమాగా దేవర అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సినీ ప్రముఖులు హాజరు కాబోతున్నారు. దేవర టీమ్‌తో పాటు హై ప్రొఫైల్ ఉన్న వ్యక్తులు పాల్గొంటుండటం అనేది ప్రపంచ వేదికపై దేవర ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయనుంది.

# రెగ్యులర్ షూటింగ్‌లో 'HIT: The 3rd Case'

నేచురల్ స్టార్ నాని తన 32వ మూవీ HIT: The 3rd Caseలో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్ ని పోషిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. హిట్ ఆఫీసర్‌గా నాని క్యారెక్టర్ పరిచయం చేసిన గ్రిప్పింగ్ గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ రోజు హైదరాబాద్‌లో ప్రారంభమైయింది. హీరో నాని మొదటి రోజే షూట్ లో జాయిన్ అయ్యారు. ఈ మూవీలో HIT ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా ఫెరోషియస్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు నాని. ఈ క్యారెక్టర్ కోసం నాని కంప్లీట్ గా మేకోవర్ అయ్యారు.





# నరుడి బ్రతుకు నటన నుంచి 'చెప్పలేని అల్లరేదో' పాట విడుదల

శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న, శృతి జయన్, ఐశ్వర్యా అనిల్ కుమార్, వైవా రాఘవ వంటి వారు ప్రముఖ పాత్రల్లో నటించిన ఈ మూవీని రిషికేశ్వర్ యోగి తెరకెక్కిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ గారు, సుకుమార్ బొరెడ్డి, డా. సింధు రెడ్డి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి వివేక్ కూఛిబొట్ల గారు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్, పోస్టర్లు మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం విడుదలకు ముందే దాదాపు అరవైకి పైగా అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న సంగతి తెలిసిందే. కేరళలోని అందమైన ప్రాంతాల్లో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో మూవీ నుంచి మంచి మెలోడీ పాటను రిలీజ్ చేశారు. చెప్పలేని అల్లరేదో అంటూ సాగే ఈ పాటను చిత్రన్ రచించగా.. అనంతు ఆలపించారు. లోపెస్ ఇచ్చిన మెలోడీయస్ ట్యూన్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఎంతో వినసొంపుగా ఉన్న ఈ పాట లిరికల్ వీడియో, అందులో చూపించిన విజువల్స్ మరింత హైలెట్ అవుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకురాబోతున్నారు.

# 20న వస్తున్న మన్యం ధీరుడు



ఆర్ వి వి మూవీస్ పతాకంపై శ్రీమతి ఆర్ పార్వతీదేవి సమర్పణలో నరేష్ డెక్కల దర్శకత్వంలో ఆర్ వి వి సత్యనారాయణ నటించి, నిర్మించిన చిత్రం " మన్యం ధీరుడు". ఆర్ వి వి సత్యనారాయణ అల్లూరి సీతారామరాజు పాత్రలో అత్యంత అద్భుతంగా నటన ప్రదర్శించినటువంటి ఈ చిత్రం సెప్టెంబర్ 20వ తేదీన విడుదలకు సిద్ధమైంది. అరుకు, పాడేరు, హిమాచల్ ప్రదేశ్, కాశ్మీర్ ప్రదేశాలలో చిత్ర నిర్మాణం పూర్తి చేసుకుంది. అల్లూరి సీతారామరాజు నిజ రూప చరిత్రను వెండి తెరపై అవిష్కరించడానికి నటులు ఆర్ వి వి సత్యనారాయణ గుర్రపు స్వారీ, కత్తి యుద్ధం, విల్లు విద్యలో శిక్షణ తీసుకున్నారు. మన్యం ధీరుడు చిత్రంలో యదార్ధ సన్నివేశాలు, యదార్ధ సంఘటనలు ప్రజలకి అందించాలనే సంకల్పంతో ఆర్ వి వి సత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మించారు. బానిస సంకెళ్ళు తెంచుకుని బ్రిటీష్ తెల్ల దొరల పాలనకు చరమగీతం పాడే సన్నివేశాలు ఒళ్ళు గగుర్పొడిచే విధంగా ఉంటాయి. ఈ చిత్రం కోసం భారీ ఖర్చుతో ఒక ఊరినే నిర్మించి అక్కడ షూట్ చేయడానికి సాహసోపేత మైనటువంటి సన్నివేశాలు ఎన్నో మన కళ్ళకు కట్టినట్టు చూపించే చిత్రం మన్యం ధీరుడు .

# ZEE5లో 'లవ్, సితార' ట్రైలర్‌ను విడుదల

భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ZEE5. దీని నుంచి రాబోతున్న ఒరిజినల్ ఫిల్మ్ 'లవ్, సితార' సెప్టెంబర్ 27 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అనేక భావోద్వేగాల కలయికగా ఈ ఫ్యామిలీ డ్రామా తెరకెక్కింది. ఓ కుటుంబంలోని సభ్యుల మధ్య ఉండే వివిధ రకాలైన సమస్యలను, ఎమోషన్స్‌ను చక్కగా ఎలివేట్ చేసే సినిమా ఇదని ట్రైలర్‌ను చూస్తుంటే అర్థమవుతుంది. రోనీ స్క్రూవాలా RSVP మూవీస్ నిర్మాణంలో వందనా కటారియా దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. ట్రైలర్‌ను గమనిస్తే... ప్రకృతి అందాలతో ఆకట్టుకునే కేరళ పచ్చటి అందాల నడుమ తెరకెక్కిన కథే లవ్ సితార. తార (శోభితా ధూళిపాళ) ఓ స్వతంత్ర్య భావాలున్న ఇంటీరియర్ డిజైనర్. అంతర్జాతీయంగా మంచి పేరున్న చెఫ్ అర్జున్ (రాజీవ్ సిద్ధార్థ)తో ప్రేమలో పడుతుంది. వారిద్దరూ పెళ్లికి ముందు తార ఇంటికి వెళతారు. అక్కడ పెళ్లి జరగటానికి ముందు కుటుంబాల్లోని విబేదాలు, తెలియకుండా దాగిన నిజాలు బయటపడతాయి. చివరకు ఈ జంట ప్రయాణం ఎటువైపు సాగిందనేదే సినిమా. సోనాలి కులకర్ణి, బి.జయశ్రీ, రోడ్రిగ్స్, సంజయ్ భూటియాని, తమరా డిసౌజా, రిజుల్ రే తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. లవ్, సితార సెప్టెంబర్ 27న ZEE5లో ప్రీమియర్‌గా ప్రదర్శితం కానుంది.ఈ సందర్భంగా.. శోభితా దూళిపాల మాట్లాడుతూ,"సితారలో నటిచడం చక్కటి అనుభూతినిచ్చింది. నేను పోషించిన పాత్రలో అనేక షేడ్స్ ఉన్నాయి. వైవిధ్యమైన పాత్ర. స్వతంత్ర్య భావాలున్న ఇంటీరియర్ డిజైనర్ పాత్రలో నటించాను. నిజాయతీగా ఉండే ఓ అమ్మాయి తన జీవితంలో ఎదురైన సవాళ్లను ధైర్యంగా ఎలా ఎదుర్కొందనేదే కథ. చక్కటి ఫ్యామిలీ ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి"అని అన్నారు. డైరెక్టర్ వందన కటారియా మాట్లాడుతూ " లవ్ సితార' అనేది ప్రేక్షకులకు ఓ ఆహ్లాదకరమైన ప్రయాణం. చక్కటి ఫ్యామిలీ డ్రామా. RSVPతో కలిసి పని చేయటం, అలాగే ఈ ప్రయాణంలో ZEE5 నుంచి దొరికిన మద్ధతు చూసి థ్రిల్ ఫీల్ అవుతున్నాను. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ప్రేమ, కుటుంబంలో వ్యక్తుల మధ్య ఉండే భావోద్వేగాలను ఇందులో చక్కగా చూపించాం" అన్నారు





మొదటి సినిమా ''జెట్టి'' తోనే తన నటనతో హీరోగా మంచి పేరు సంపాదించుకున్న కృష్ణ మానినేని '100 డ్రీమ్స్' ఫౌండేషన్ పేరిట గత 8 సంవత్సరాలుగా అనేక సామజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా విజయవాడలో సంభవించిన అకాల వర్షాలకు బుడమేరుకు గండ్లు పడి విజయవాడ నగరాన్ని వరద ముంచెత్తి వేలాది మంది ప్రజలు నిరాశ్రయులైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 100 డ్రీమ్స్ ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణ మానినేని, టీం విజయవాడలోని వరద బాధిత ప్రాంతాలలోని ప్రజలను అనేక విధాలుగా ఆదుకోవడం జరిగింది. ఈ విషయం కాస్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి దృష్టికి రావడంతో ఆయన స్వయంగా 100 డ్రీమ్స్ ఫౌండర్ని ఆహ్వానించడం జరిగింది. వరద బాధితుల సహాయార్థం హీరో కృష్ణ మానినేని, ఏపీ సీఎం సహాయనిధికి రూ.10 లక్షల విరాళాన్ని చెక్ రూపంలో డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అందజేశారు. ఆ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారిని కలిసిన హీరో కృష్ణ మానినేని మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారు ఎంతో ఆత్మీయంగా పలకరించిన తీరు చాలా సంతోషాన్ని కలిగించింది. '100 డ్రీమ్స్' ఫౌండేషన్ చేస్తున్న సేవ కార్యక్రమాలని ఆయన శ్రద్ధగా విని, మా ప్రయత్నాలను ప్రశంసించి భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలను చేపట్టాలని ఆశీర్వదించారు. ఇంత బిజీ సమయంలో కూడా మమ్మల్ని పిలిచి అభినందించిన పవన్ కళ్యాణ్ గారికి జీవితాంతం రుణపడిఉంటాం' అని తెలిపారు.

# '100 డ్రీమ్స్' ఫౌండేషన్ సేవలని ప్రశంసించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

# కార్తీ, అరవింద్ స్వామి 'సత్యం సుందరం' టీజర్ రిలీజ్

హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్ లో రాబోతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. టీజర్‌ని విడుదల చేసి మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ టీజర్ కార్తీ, అరవింద్ స్వామి రెండు వరల్డ్స్ ని ప్రజెంట్ చేసింది, వారి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీని హైలైట్ గా వుంది. వీరిద్దరు డిఫరెంట్ లైఫ్ స్టయిల్ లో ఆకట్టుకున్నారు. కార్తీ అమాయకత్వంతో కూడిన రస్టిక్ క్యారెక్టర్ చేస్తే, అరవింద్ స్వామి రిజర్వ్డ్, అర్బన్ పర్సనాలిటీ గా కనిపించారు. 96లో డ్రామాని డీల్ చేయడంలో తన సత్తా చాటిన సి ప్రేమ్ కుమార్ లీడ్ రోల్స్ ని అద్భుతంగా ప్రజెంట్ చేశాడు. కార్తీ, అరవింద్ స్వామి డిఫరెంట్ రోల్స్ లో మ్యాజిక్ క్రియేట్ చేసారు. ఈ టీజర్ గ్రేట్ ఇంపాక్ట్ ని క్రియేట్ చేసింది.



# దళపతి 69: దళపతి విజయ్ ది అన్‌స్టాపబుల్ యుఫోరియా



కోట్లాది మంది ఎదురు చూస్తోన్న క్షణాలు వచ్చేశాయి. చరిత్ర సృష్టించటానికి కె.వి.ఎన్.ప్రొడక్షన్ సిద్ధంగా ఉంది. ఈరోజు ఫ్యాన్స్‌కు 5 నిమిషాల 30 సెకన్ల హృదయానికి హత్తుకునే వీడియోతో ఓ ఎమోషనల్ రోల్ కోస్టర్‌ను అందించారు. ఇందులో దళపతి విజయ్ తిరుగులేని లెగసీని సెలబ్రేట్ చేశారు. ఇదొక సాధారణమైన బహుమతి అయితే కాదు. ఇదొక ముగింపుకి ప్రారంభం.. దళపతి 69.. దళపతి విజయ్ చివరి సినిమాకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ ఇప్పటి వరకు చేసిన ప్రకటనల్లో ఇదెంతో ప్రత్యేకమైనది. ప్రేక్షకులు, అభిమానుల హృదయాలకు కెవిఎన్ దగ్గరగా వెళ్లింది. ఇదేదో ప్రత్యేకమైన రీల్ మాత్రం కాదు. ఇండియన్ సినిమాలో, అభిమానుల గుండెల్లో మరెవ్వరూ సంపాదించలేని గొప్ప స్థానాన్ని దక్కించుకున్న దళపతి విజయ్‌కి సంబంధించింది. అందరి గుండె లోతుల్లో అసమానమైన ఆయన స్థానానికి సంబంధించింది. వీధుల్లో, స్టేడియాల్లో అతని పేరుతో వచ్చే ప్రతిధ్వనికి ఈ వీడియో ఓ సజీవ సాక్ష్యంగా నిలిచింది. దళపతి విజయ్ సినిమాలనేవి కేవలం ఆస్వాదించటానికే కాదు, అవి జీవితాన్ని మార్చాయి. అభిమానుల భావోద్వేగాలతో వారి హృదయాలు అతని రూపంతో నిండిపోయాయి. ఇది వరకు ఎన్నడూ లేనివిధంగా దేశ వ్యాప్తంగా ఉన్న నగరాలన్నీ భావోద్వేగంతో కూడిని నిరీక్షణతో ఎదురు చూశాయి. సిల్వర్ స్క్రీన్‌ను మించి లార్జర్ దేన్ లైఫ్ అనేలా సినిమాలు చేసిన వ్యక్తిని వెండితెరపై చివరిసారి వీక్షించటానికి, గౌరవించటానికి మేమంతా సంఘటితంగా ఉన్నామని అందరూ అంటున్నారు. స్టార్ డమ్‌కు సరికొత్త నిర్వచనాన్ని చెప్పిన దళపతి ప్రయతాణంలో చివరి అధ్యాయానికి సంబంధించిన ప్రటకన శనివారం భూమి బద్ధలయ్యేలా రానుంది. అందుకు వేదిక సిద్ధంగా ఉంది. అందులో భాగంగా దళపతి 69కు సంబంధించిన ప్రకటన రానుంది. దీంతో లెజెండ్ దళపతి విజయ్ శిఖరాగ్రానికి చేరుకుంటారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.